ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 28, డిసెంబర్ 2022 16 పేజీలు



# నేడు పరుశురామ అవతారము

-వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

16లో...





# నేడు భద్రాద్రికి రాష్ట్రపతి ముర్ము

2 లో..

భారీ భద్రతా వలయం నడుమ రాష్ట్రపతి పర్యటన

పర్యటనకు సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

రాష్ట్రపతికి స్వాగతం పలకనున్న రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని నేడు భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మ్ము దర్శించుకోనున్నారు. నేడు ఉదయం హైద్రాబాద్ నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 7.50 నిమిషాలకు బయలుదేరి 8.50 నిమిషాలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుండి హెలికాప్టర్ ద్వారా 9.50 నిమిషాలకు బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ పాఠశాల ప్రాంగణంలో హెలీప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి భారీ కాన్వాయి నడుమ రోడ్డు మార్గాన భద్రాచలం 10 గంటలకు చేరుకుంటారు. 10.15 నిమిషాలకు నుండి 10.30 నిమిషాల వరకు భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో అబివృద్ధి కొరకు ప్రసాద్ పథకం కింద 41.38 కోట్లతో చేపట్టనున్న పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేస్తారు. 10.40 నిమిషాలకు వీరభద్ర ఫంక్షన్‌హాల్‌లో వనవాసీ కళ్యాణ పరిషత్ తెలంగాణ ఏర్పాటు



2లో...

# ఎరుపెక్కిన ఖమ్మం

రేపు ఖమ్మంలో వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభ

అరుణారుణ తోరణాలతో నగరం ముస్తాబు

హాజరు కానున్న కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్

ముస్తాబౌతున్న ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం

లారీలు, బస్సులు, వ్యాన్లలో వేలాదిగా తరలేందుకు సిద్ధం

**ఖమ్మం, డిసెంబర్ 27, ప్రభాతవార్త ః**
ఖమ్మం ఎరుపుమయం అయింది. ఎటుచూసినా అరుణారుణ తోరణాలు, ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం మహా సభలో భాగంగా 29వ తేదీ సాయంత్రం ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సంఘం బాధ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరౌతున్నారు. ఈ బహిరంగసభకు లక్షలాదిగా తరలిరావాలని సంఘ నేతలు పిలుపునిచ్చారు. సుమారు లక్ష మంది వరకు ఈ సభకు రావచ్చని అందచనా వేస్తున్నారు. దానికి తగిన విధంగా సభాస్థలి ఖమ్మం ఎన్ఆర్అండ్ బిజీఎన్ఆర్ కళావాల మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. సభా ఏర్పాట్లను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు



16లో...

## 5వ విడత రైతులకు రూ. 7,676.061కోట్లు

రైతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# అక్రమంగా పారిశుధ్య జవాన్ల నియామకాలు

విజిలెన్స్ అధికారులు హెచ్చరించినా పట్టించుకోని వైనం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త ః**
నగరపాలక సంస్థ కార్యాలయంలో అక్రమంగా పారిశుధ్య జవాన్ల నియామకం చర్చాంశనీయమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తున్నారంటూ ఇటీవల విజిలెన్స్ అధికారులు విచారణ చేసి, హెచ్చరించినా పట్టించుకోవటం లేదు. నియామకాలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నుండి లిఖిత పూర్వకంగా విజిలెన్స్ అధికారులు పత్రం తీసుకున్నారు. తమకు సంబంధం లేదని బాధ్యులైన అధికారిణి నియమించారని సదరు శానిటరీ ఇన్‌స్పెక్టర్ లిఖితపూర్వకంగా విజిలెన్స్ అధికారులకు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. విజిలెన్స్ అధికారులు హెచ్చరించినా పట్టించుకోకుండా నగరపాలక సంస్థకు సంబంధం లేనివారిని పారిశుధ్య జవాన్లుగా నియమించటం కార్యాలయంలో చర్చకు దారితీసింది. ఎన్నో ఏళ్ళుగా పారిశుధ్య



2 లో..

## నేడు భద్రాద్రి రాముడి సన్నిధికి రాష్ట్రపతి ముర్ము

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసే సమ్మక్క సారలమ్మల జనజాతి పూజారి సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. ఈ పర్యటన సందర్భంగా ఆదివాసీలు సాంస్కృతిక సంప్రదాయాల్లో భాగంగా కొమ్ము నృత్యాలతో రాష్ట్రపతికి స్వాగతం పలకనున్నారు. అనంతరం సుమారు 100 మంది గిరిజన మహిళలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కొమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను భద్రాచలం నుండే .... ప్రారంభిస్తారు. అనంతరం 2.20 గంటలకు హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లా రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారు. ఆలయంలో పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధికి, రామేశ్వర ఆలయ పునరుద్ధరణకు శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి 04.05 నిమిషాలకు హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. భద్రాచలంనకు 1965వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ గోదావరి వారధికి ప్రారంభించగా, నీలం సంజీవరెడ్డి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంను నేటి రాష్ట్రపతి ముర్ము సందర్శనతో ముగ్గురు రాష్ట్రపతులు పర్యటించిన ప్రముఖ పుణ్యక్షేత్రంగా చరిత్ర పుటల్లో నిలిచింది.

**-భారీ భద్రతా వలయం నడుమ రాష్ట్రపతి పర్యటన**

భారతదేశ ప్రథమపౌరురాలు భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పర్యటన సందర్భంగా యావత్ జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్ర దేవాదాయ, రక్షణ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు గత వారం రోజులుగా విధుల్లో నిమగ్నమై ఉన్నారు. సుమారు 2వేల మంది పోలీసు సిబ్బంది, 350 మంది అధికారులు రాష్ట్రపతి పర్యటనలో నిమగ్నమయ్యారు. రాష్ట్రపతి పర్యటన ప్రాంతం 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాల ఆధీనంలో భద్రాచలం రక్షణ వలయంలోకి తీసుకోవడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతం, నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా బాంబ్ స్క్వాడ్‌లతో హెలిప్యాడ్ నుండి రాష్ట్రపతి పాల్గొని అన్ని ప్రాంతాలను జల్లెడ పట్టారు.

**-పర్యటనకు సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సారపాక బిపిఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం, వీరభద్ర ఫంక్షన్ హాల్, ఐటీసీ వరకు ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశ ప్రథమ పౌరురాలు పర్యటన సందర్భంగా ఆంక్షలు అమల్లో ఉన్నాయని అట్టి ఆంక్షలు ప్రజలు తూచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. రాష్ట్రపతి పర్యటనకు 350 మంది అధికారులు, 2 వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 7 గంటల నుండే ఆంక్షలు కొనసాగుతాయని, ప్రజలు రహదారులలోకి రావద్దని, రాకపోకలు నిలిచిపోతాయని చెప్పారు. దేశంలో అత్యంత ప్రోటోకాల్ భద్రత ఉన్న రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా విధించిన ఆంక్షలకు ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**-రాష్ట్రపతికి స్వాగతం పలకనున్న రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు**

భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌తో పాటు శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పొదెం వీరయ్య, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, బానోత్ హరిప్రియ తదితరులతో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్, పర్యాటక శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు స్వాగతం పలకనున్నారు.

## ఎరుపెక్కిన ఖమ్మం

**(మొదటి పేజీ తరువాయి..)**

తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు.

**- ఊళ్లన్నీ కదులుతున్నాయ్...!**

భూపోరాట గడ్డ ముదిగొండకు చెందిన అక్క తెలంగాణ సాయుధ పోరాట వీరులు పురిటిగడ్డ బోనకల్, మధిర, తల్లాడ మొదలు వైరా, కొణిజర్ల మండలాల వరకు ఇటు పాలేరు నియోజకవర్గం నుంచి సోదరీ సోదరులు పోడుదారిలో పోరన్నలకు అండగా నిలుస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతల పిలుపునందుకుని కదిలేందుకు సిద్ధమైన భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఆదివాసీ బిడ్డలు,... ఇలా చెప్పుకుంటూ పోతే ఊళ్ళ ఊళ్ళన్నీ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ సందర్భంగా గురువారం ఖమ్మంలో నిర్వహించే బహిరంగసభకు దండుగా కదులుతున్నారు. 3వేలకు పైగా లారీలు, బస్సులు, వ్యాన్లను ఇప్పటికే ప్రాంతాల వారీగా స్వచ్ఛందంగా సిద్ధం చేసుకున్నారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కౌలురైతులకు అండగా నిలవడంలో కేరళ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈ బహిరంగ సభకు కేరళ సీఎం విజయన్‌ను ఆహ్వానించారు. ఆ రాష్ట్రంలో వ్యవసాయదారులు, కూలీల కోసం అమలౌతున్న పథకాలు,పర్యవసానాలు, ఫలితాలు తెలుసుకోవాలని ఊరూరా జనం కదిలిరావాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇప్పటికే ప్రతి ఊళ్ళో ప్రచార రథాలు చెమటచుక్కల ప్రాధాన్యం తెలుపుతూ కష్టజీవుల కష్టాన్ని దోచుకుంటున్న ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ.. పాటల పరవళ్ళతో బహిరంగ సభ కోసం ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఈ బహిరంగ సభకు లక్షలాదిగా రానుండగా భక్త రామదాసు కళాక్షేత్రంలో 31వ తేదీ వరకు నిర్వహించే మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా 700మంది ప్రతినిధులను ఆహ్వానించారు. అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ్‌రాఘవన్, బి వెంకట్ ఈ మహాసభల్లో ప్రతినిధులకు దిశానిర్దేశం చేయనున్నారు. అటు బహిరంగ సభకు, ఇటు మహాసభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి.

**- ఎరెపెక్కిన ఖమ్మం.....**

అకిల భారత వ్యవసాయ కాఇర్మక సంఘం మహాసభ సందర్భంగా ఈ నెల 29న నిర్వహించే బహిరంగ సభ కోసం ఖమ్మం నగరాన్ని అరునరణాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి మొదలు కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ ఎక్స్ రోడ్, కాల్వొడ్డు, త్రీటౌన్ లోని గాంధీచౌక్, మార్కెట్ పరిసరాలు, ముస్తాఫానగర్ చౌరస్తా, ఇటు పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, మయూరి సెంటర్, సరితాక్లీనిక్ సెంటర్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్‌రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ సర్కిల్ ఇలా ఎటుచూసినా అరుణారుణ ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి.

**- కవాత్ వీరులు... కళాకారులు....**

వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ మహాసభల సందర్భంగా గురువారం మధ్యాహ్నం 3గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శన ప్రారంభమౌతుంది. ఈ ప్రదర్శన కోసం 3వేల మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు , ఖాకీ పాయింట్, ఎర్రచొక్కాలు, ఎర్రటోపీ, బూట్లు ధరించి ఎక్ దో ఎక్ అంటూ నగర వీధుల్లో కదం తొక్కనున్నారు. వీరిని అనుసరిస్తూ మరో 2వేల మంది కళాకారులు, ఎర్రచీరలు ధరించిన నారీమణులు ఆటపాటలతో అలరించనున్నారు. బహిరంగ సభ ప్రాంగణం ప్రవేశద్వారం మొదలు సభాస్థలి వరకు కేరళ సీఎంకు వీరంతా ప్రత్యేక స్వాగతం పలుకుతారు. మొత్తం మీద పోరు ఖమ్మం.... గురువారం కష్టజీవుల గుమ్మంగా మారనుంది.

## అక్రమంగా పారిశుధ్య జవాన్ల నియామకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్మికులుగా పనిచేస్తున్న వారిని పట్టించుకోకుండా అసలు కార్యాలయంలో పనిచేయని వారిని జవాన్లుగా నియమించటంతో దీర్ఘకాలంగా పనిచేస్తూ, జవాన్లుగా అర్హత ఉన్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యుల ఒంటెద్దు పోకడపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. నగర పాలకసంస్థ కమిషనర్, మేయర్‌కు తెలియకుండా పారిశుధ్య జవాన్లను నియమించడమే కాకుండా, వారి పేర్లు కూడా కార్మిక జాబితాలో చేర్చి ఆన్‌లైన్‌లో నమోదు చేయటం విమర్శలకు దారితీస్తుంది. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఒక ఉద్యోగిని నియమించాలంటే కమిషనర్ అనుమతి తప్పనిసరి అయితే కొత్తగా కార్మికులకు తీసుకోవాలంటే ప్రభుత్వ అనుమతి లేదంటూ కమిషనర్ పేర్కొంటుంటే ఆయనకు తెలవకుండా ఉద్యోగులను నియమించడం ఎంతకు తెగించారో అర్థమౌతుందని నగరపాలక సంస్థ కార్యాలయంలో పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సుమారు 8మంది జవాన్ల నియామకం నగరపాలక సంస్థ కమిషనర్‌కు తెలియకుండా నగరపాలక సంస్థ కార్యాలయానికి సంబంధంలేని సుమారు 8మందిని పారిశుధ్య జవాన్లుగా నియమించినట్లు తెలుస్తోంది. కార్పొరేటర్ల వద్ద ఉండే వారిని జవాన్లుగా నియమించినట్లు సమాచారం. ఇలా జవాన్లుగా నియమించబడ్డవారు కార్యాలయంలో ఎటువంటి ఉద్యోగ, కాకపోవటం గమనార్హం. వారిని నేరుగా జవాన్లుగా నియమించి కార్యాలయంలో పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిను న్నారు. సుమారు 8మంది జవాన్ల నియామకం.... నగరపాలక సంస్థ కమిషనర్‌కు తెలియకుండా నగరపాలక సంస్థ కార్యాలయానికి సంబంధం లేని సుమారు 8మందిని పారిశుధ్య జవాన్లుగా నియమించినట్లు తెలుస్తోంది. కార్పొరేటర్ల వద్ద ఉండే వారిని జవాన్లుగా నియమించినట్లు సమాచారం. ఇలా జవాన్లుగా నియమించబడ్డవారు కార్యాలయంలో ఎటువంటి ఉద్యోగి కాకపోవటం గమనార్హం. వారిని నేరుగా జవాన్లుగా నియమించి కొన్ని రోజులు గడిచిన తర్వాత ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసినట్లు సమాచారం. అయితే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను పై అధికారులు పట్టించుకోకపోవటంతో ఇష్టారీతిగా నియామకాలను చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కీలక అధికారికి మరో ముగ్గురు సహకరించటంతో అక్రమ నియామకాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. కమిషనర్ ఈ విషయమై విచారణ చేస్తే అక్రమ నిమామకాల నిగ్గు తేలే అవకాశం ఉంది.



## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన కలెక్టర్

*నెక్కొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

మండలంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ గోపి పరిశీలించారు. మండలంలోని ఎంపిపిఎస్ పనికర, ఎంపిపిఎస్ నెక్కొండ, జడ్పిహెచెస్ నెక్కొండ పై పాఠశాలలను సందర్శించిన సందర్భంగా ఎంజీఎన్ఆర్‌జీఇఎస్ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి జనవరి 5వరకు పూర్తి చేయాలని 7న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబం దిత ఇంజనీర్ సిబ్బందికి సర్పంచ్‌లకు, ఎస్ఎంసీలకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల సందర్శనతో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి, జెడి అగ్రికల్చర్ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ యమునా రంజిత్‌రెడ్డి, కలెక్టర్ గోపి, నెక్కొండ నుంచి ఊర చెరువు వరకు సుమారుగుగా 1500 మీటర్ల సైడ్ డ్రైనేజీలు కావాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.

## ధరణి రైతుల పాలిట దరిద్రమే

**..దరణి చిన్న కారు రైతులకు శాపంగా మారింది**

**..పట్టణాల్లో ఉండే రైతులు వందల ఎకరాల భూస్వాముల కారు**

**..నాలా కన్వర్షన్ లోపంతో రైతుల కుంబాలు రోడ్డున పడ్డాయి**

**..వరంగల్ తూర్పు రైతు ధర్నాలో బిజెపి శ్రేణులు**

*వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 27:*

తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు బిజెపి ఆధ్వర్యంలో రైతు మహ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ కారణంగా చిన్న కారు సన్న కారు రైతుల రోడ్డన పడ్డారని అన్నారు. పట్టణ నగర శివారులో పట్టణాలు కూలి పని చేస్తున్న హమాలీలు గుమస్తాలు చిరు వ్యాపారుల్లో కూడా రైతులు ఉన్నారని వారందరికీ ఐదు పది గుటల నుండి ఎకరంలోపే ఉన్నవారని ఆ భూములు ప్రస్తుతం వ్యవసాయేతర భూమిలేనని అన్నారు. ఆరైతులు వారికి ఉన్న భూములను వ్యవసాయనికి పనికిరాదు క్రయ విక్రయాలు కుటుంబ అవసరాల నిమిత్తం వివాహాల నిమిత్తం అమ్ముకోలేక అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చట్టం ద్వారా తీసుకువచ్చిన జీవో ప్రకారం ఐదు పది గుంటలు ఉన్న రైతు అమ్ముకోలేక కొనేక్కోలేక రైతుకుటుంబాలు ఆగం అయ్యాయని ఈ ధరణి పోర్టల్ తో రాష్ట్రం లోని భూములను కెసిఆర్ కుటుంబం అనువరులే దోచుకుంటున్నారని రైతుపుల్లింగ్ పేరుతో రైతుల పొలాలు లాక్కునే ప్రయత్నం చేస్తుందని అందుకు రైతులు కంగారు పడాల్సిన పనిలేదని భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతాంగం ఇబ్బందులు పడకుండా బిజెపి వెన్ను దన్నుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తుందని తక్షణమే ధరణి పోర్టల్ రద్దు చేయకపోతే రైతాంగాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర రైతాంగానికి బిజెపి తోడుగా ఉంటుందని రాష్ట్ర రైతుల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, దేశప్రధాని నరేంద్ర మోడి రైతుల కోసం ప్రవేశపెట్టిన కిసాన్ సమ్మేళనం ఎంతో ఉపమోగ కరమని రైతులు ఉపయోగాంచు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎడ్ల అశోక్ రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఘటిక అజయ్‌కుమార్, బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెంట్ కుసుమ సతీష్ బాబు, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, అచ్చ విద్యాసాగర్,ఆకారపు, మోహన్, రత్నం సతీష్ షా, మోహన్, ఎరుకల రఘునా రెడ్డి బైరి శ్యామ్ సుందర్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, కనుకుంట్ల రంజిత్, ఆడెపు వెంకటేశ్వర్లు, భాకం హరి శంకర్, కొత్తపెల్లి రాజేష్, మల్లాడి తిరుపతి రెడ్డి, బండి సాంబయ్య, బన్న ప్రభాకర్, పుప్పాల శ్రీనివాస్ ప్రభాకర్, దేవేందర్‌రెడ్డి, పొట్టి శ్రీను తదితర జిల్లా డివిజన్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో వినియోగదారుల దినోత్సవం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుని హక్కుల దినోత్సవాన్ని కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లెందు బార్ సోసియోషన్ ప్రెసిడెంట్, సభ్యులు ముఖ్య అథితులుగా హాజరై మాట్లాడారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ పద్మ మాట్లాడుతూ వినియోగదారులు ప్రపంచంలో రారాజు అని వినియోగదారుల హక్కులను పరిరక్షించడం కోసం వినోగోగదారుల పరిరక్షణ చట్టం 2019ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. భార్ అసోసియోషన్ అధ్యక్షులు టి.మహేశ్వర్‌రావు, న్యాయవాదులు పభాకర్‌రావు, పాపారావు, నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వినియోగదారుల బాధ్యతలు, హక్కులపై అవగాహన కల్పించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా, రాష్ట్ర, జాతీయ ఫోరంకి వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అంతే కాకుండా విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను, బాధ్యతలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బిందుశ్రీ, సురేంద్రకుమార్, శారద, చెంచురన్నయ్య, పిచ్చయ్య, కిరన్, శేఖర్, రాజు, కుమారి, సరిత, ఈశ్వర్ తదితరుల పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి కృష్ణ





**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇల్లెందు వాసవి క్లబ్ 2023 నూతన కమిటీని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నూతన కమిటీని ప్రకటించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గంధం వరుణ్, కోశాధికారిగా కాటేపల్లి చక్రధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ ఇల్లెందు ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో వాసవి సేవలను వస్తృత పరుస్తామన్నారు. ఇప్పటివరకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల కంటే తమ ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని వారికి అవసరమైన మేరకు హెల్త్‌క్యాంపులను నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన కార్యవవర్గం ఎన్నిక సందర్భంగా సంఘం జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణ్‌రావు, సిరువ రవికుమార్, గంధం వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి విజ్ఞాన్, దొడ్డ రాజు, కాటేపల్లి శ్రీను, నరేశ్, ప్రొద్దుటూరు శ్రీకాంత్, వరుణ్, సూర్యనారాయణ, భూమా కిరణ్, పృధ్వీ, సాయిఅన్వేష్ శుభాకాంక్షలను తెలియజేశారు.

# విద్యా ప్రమాణాలు పెరిగేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి

**- పాఠశాలల్లో తొలిమెట్టు అమలు, విద్యార్థుల ప్రగతి క్షేత్రస్థాయిలో తనిఖీ**
**- మధ్యాహ్నా భోజనాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి**



**కామేపల్లి, ప్రభాతవార్త:** తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలను చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి ఆదేశించారు. కామేపల్లి మండలం బాసిత్‌నగర్ ప్రాథమికొన్నత పాఠశాల, కొత్తలింగాల, పొన్నెకల్ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు అమలు, విద్యార్థుల ప్రగతిని క్షేత్రస్థాయిలో మంగళవారం తనిఖీ చేశారు. 3వ, 5వ తరగతి విద్యార్థులను అదనపు కలెక్టర్ ప్రశ్నలు అడిగి, అభ్యాసన చేయించడం ద్వారా పరిశీలించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని తద్వారా నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. విద్యార్థుల హాజరు శాతం, పొన్నెకల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీ, వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీవో జీవీఎస్, నోడల్ ఆఫీసర్ శాంతి సుధా, హెచ్ఎం జెట్టి రాంబాబు, ఎఇ ఎస్ఎస్ఎన్ మూర్తి, నాగుల్ మీరా, సీతారాం, లలితకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**దమ్మపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గండి ముత్యాలమ్మ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మరణించాడు. మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన సిద్దిని పుల్లారావు(24) ట్రాలీ ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో దమ్మపేట నుండి పాల్వంచకు ఆటోలో వెళ్తుండగా గండి ముత్యాలమ ్మ ఆలయ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని వెళ్ళిపోయింది. దీంతో పుల్లారావు అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



**చింతకాని, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** అతివేగంతో వచ్చి ద్విచక్రంపై వెలుతున్న వాహనదారులను లారీ ఢీ కొట్టిన ఘటన మండల పరిధిలో జగన్నాధపురం సమీపంలో చోటుచేసుకుంద.ఇ వివరాలు ఇలా ఉన్నాయి.... చిన్నబోయిన పోలరాజు (38) భవన నిర్మాణ కార్మికుడు అతని కుమారుడు చిన్నబోయిన చిరంజీవి (14) 9వ తరగతి బల్లెపల్లి స్కూల్‌లో చదువుతున్నాడు. తండ్రి కుమారుడు కలిసి అత్త స్వగ్రామమైన బోనకల్ మండలం చిరునవ్వుల గ్రామానికి వెళ్ళి వస్తుండగా జగన్నాథపురం గ్రామంలో తుమ్మలమ్మ వాగు సమీపంలో ఖమ్మం నుండి బోనకల్లు వెళ్ళే లారీ అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందారు. పోలరాజు భార్య సుజాత దివ్యాంగురాలు నిరుపేద కుటుంబం భవన నిర్మాణ శాఖలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు మృతదేహాలను చింతకాని ఎస్ఐ పొదిలి వెంకన్న, ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### మురుగుకాలువల్లో చెత్తను వేస్తే చర్యలు తప్పవు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా ఒక పక్క పట్టణంను పారిశుద్ధ్య రహితంగా తయారు చేస్తుంటే కొంత మంది వ్యాపారులు దుఖాణాల ఎదుట గల ప్రధాన మురుగుకాలువల్లో చెత్తా చెదారాన్ని, చెప్పుల షాపు యజమానులు చెప్పులను వేస్తున్నారని ఇది సరైందని కాదని పారిశుద్ధ్యకార్మికుల శ్రమను వృథా చేయవద్దని శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మురుగుకాలువలను శుభ్రం చేశారు. ఈ క్రమంలో మురుగుకాలువల నుంచి సంబందిత దుఖాఖాలకు సంబందించిన చెత్తతో పాటు, ముఖ్యంగా చెప్పుల దుఖాణాలకు సంబందించి పాతచెప్పులన్నీ మురుగుకాలవులోనే వేయడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోయిందన్నారు. దీంతో మురుగుకాలువల నుంచి తీసిన చెప్పులను ఆయా చెప్పుల దుఖాణాల ఎదుట వేసి పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మురుగుకాలువల్లో చెత్తను వేయడం వల్ల కాలువల్లోని మురుగునీరు ప్రవహించక అక్కడే నిలిచిపోయి మురుకుకూపంగా మారిపోతుందన్నారు. దీంతో మురుగు వాసనతో పాటు దోమల వ్యాప్తి తీవ్రంగా ఉంటుందన్నారు. దుఖాణా యజమానులు ఇప్పటికైనా తమ ధోరణిని మార్చుకోవాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు.

### బెల్లంకొండ చిన్న కోటయ్య మృతి



**తల్లాడ, ప్రభాతవార్త** మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన బెల్లంకొండ చిన్న కోటయ్య 70) మంగళవారం మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యం చికిత్స పొందుతున్నారు. ఆయన గ్రామంలో అందరికితో ఎంతో సౌమ్యుడిగా ఉండేవారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. కోటయ్య మరణ వార్త తెలిసిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కోటయ్య మృతి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారు కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# ప్రభుత్వంపై సర్పంచులు ఆకలి పోరాటం

**- గ్రామ పంచాయితీ నిధులను దారి మళ్లిస్తున్న ప్రభుత్వం**

**- చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుంటే ప్రతిఘటన తప్పదు**

**- మహబూబాబాద్ జిల్లా సర్పంచుల హెచ్చరికలు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

ప్రజలు గత ఎన్నికల్లో ఎంతో నమ్మకంతో గ్రామాలలో ప్రజాప్రతినిదులుగా మమ్ములను గెలిపిస్తే ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాల ద్వారా పనులను చేపట్టి సుమారు సంవత్సరం కావస్తున్నా చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయం ముందు జిల్లాలోని 18 మండలాల పరిధిలో సర్పంచులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచులు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నెల్లికుదురు సర్పంచ్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 90 శాతం మంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచులము ఉన్నామని, అప్పులు తెచ్చి మరీ గ్రామాలలో పనులను చేపడితే ఇప్పటికీ బిల్లులు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నామన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయితీలకు మంజూరయ్యే నిధులను అధికారులు దారి మళ్లిస్తున్నారని, సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా గ్రామ పంచాయితీ తీర్మాణం లేకుండానే నిధులను పక్కదారి మళ్లించడమేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాలలో ఏ పనులు చేపట్టాలన్నా అధికారులు మాపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయకున్నప్పటికీ పనులను పూర్తి చేపిస్తున్నారని ఆవిధంగా బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుంటే ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని, అందుకు అధికారులు వెంటనే బిల్లులను మంజూరు చేయాలని లేనియెడల దశల వారీగా పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామా సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కంచుకోటను కాపాడుకుందాం

**- నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్**

*కురవి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాలని నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం సీరోలు మండలం హట్యా తండ గ్రామ పంచాయితీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద పిల్లల చదువులకు, నూతన దేవాలయ నిర్మాణాలకు, క్రీడా నాట్య రంగంలో కళాకారులకు, నాలాల నిర్మాణాలకు, కార్యకర్తలకు, నాయకులకు, అదేవిధంగా నియోజక వర్గంలో ప్రతి చనిపోయిన కుటుంబానికి అందించాలని సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం డోర్నకల్ నియోజక వర్గం కాంగ్రెస్ కంచుకోట అని కార్యకర్తలే నాకు బలం, బలగం అని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. అదేవిధంగా 2023 సం॥లో రాబోయే ఎలక్షన్‌లో గెలుపు దిశగా పోరాడాలని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవి మండల నాయకులు ఎడ్ల వెంకన్న, శ్యామల శ్రీనివాస్, మాలోత్ హరిలాల్, గుగులోతు లాలూ నాయక్, చిన్నగూడూరు మండల నాయకులు బిక్కులాల్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చిర్రా సురేష్, మండలాధ్యక్షులు జగదీష్, బానోత్ రాందాస్, గుగులోతు నరేష్, అభినాష్, రాజు, కోటి, కృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జులు గుగులోతు నవీన్, అజ్మీరా, తరుణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు కూలీల శ్రమను దోచుకుంటున్న పాలకులు

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

దేశంలోనే ప్రజానీకానికి అన్నం పెడుతున్న రైతు వ్యవసాయ కూలీల శ్రమను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గౌడ భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం సమావేశాన్ని పున్నం ప్రభాకర్, ముల్కూరి జగన్న, ముంజంపల్లి వీరన్నల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ నివేదిక ప్రకారం రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని, రైతు పంటకే ఖర్చు పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కోసం 70 సం॥లుగా పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. కనీస వేతనం 600 ఉండే విధంగా చట్టం చేయాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందుకు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాయం చిన్న చంద్రన్న, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, భూక్యా సంతోష్, కట్టయ్య, భిక్షం, లింగాచారి, యాకయ్య, భాస్కర్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పనులలో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల పనులలో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. శశాంక స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రగతి సమావేశం మందిరంలో మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను ప్రభుత్వం మంజూరు చేయటం జరిగిందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మరికొన్ని నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలానికి రెండు పాఠశాలకు చొప్పున 16 మండలాలకు 32 పాఠశాలలను ప్రత్యేకంగా మోడల్ స్కూల్సులను ఎంపిక చేసి అభివృద్ధి పరుస్తున్నట్లు తెలియచేశారు. ఈ పనులను ఈ నెల 31 వరకు వందశాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ర్యాంపు తప్పనిసరిగా ఏర్పాటుచేసి క్రీడాప్రాంగణం కనిపించాలని, పనులను చేపట్టడంలో ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలని, పాఠశాలలో క్రమపద్ధతిలో పూలమొక్కలను నాటి అందంగా కనిపించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా విద్యాధికారి ఎండి అబ్దుల్ హై, మండలాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేకాధికారులు, పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న కేసీఆర్

**- డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

*మరిపెడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులకు పెద్దన్నగా సిఎం కేసీఆర్ మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, డోర్నకల్, కురవి, సీరోలు, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాల నుండి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 285 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన నేతలు తెలంగాణ రాష్ట్రంపై మారుతల్లి ప్రేమ చూపారన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక వినూత్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, ఎంపీపిలు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్లు,పాల్గొన్నారు.

# డోర్నకల్ ఎమ్మెల్యేను కలిసిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

*మరిపెడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

ఇటీవల హైద్రాబాద్‌లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చిన్నగూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామానికి విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను జిల్లా కలెక్టర్ కె. శశాంక మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ పూలబొకే అందించారు.



# ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్**

*కురవి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మంచి నడవడిక నేర్పుతూ మెరుగైన విద్యను అందించి వారు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు : జూలకంటి

<u>నల్లగొండ టౌన్, ప్రభాతవార్త</u>

దేశంలో ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచేందుకు బిజెపి కుట్ర చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భరంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ నియంతృత్వ పాలన సాగిస్తున్నాడని, ఒకే దేశం కేరళలో ఒకే పార్టీ అధికారంలో ఉండాలనే లక్ష్యంతో కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. డబ్బులతో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసి ప్రభుత్వాలను పడగొట్టి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే కొన్ని రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలు ఉదాహరణలుగా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ ప్రజలపై



భారాలు మోపుతున్నాడని, ప్రజల దృష్టి మరల్చడానికి మోదీ చేస్తున్నాడని విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా దేశంలో బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఆగడాలను అడ్డుకునేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి పార్టీ పోరాడుతుందని, అందుకే ఆ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు. బిజెపిపై పోరాడినంత కాలం ఆ పార్టీతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కేరళలో వామపక్ష ప్రభుతాన్ని కూల్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తానే అక్కడ ప్రభుత్వం వారికి అవకాశం ఇవ్వకుండా ప్రజా సంక్షేమం కోసం పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పత్తి పంటకు కేంద్ర ప్రభుత్వం అన్ని పంటల మాదిరిగానే క్వింటాకు రూ. 10 వేలు మద్దతు ధర ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి విజయన్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, మహ్మద్ హాసం, సిహెచ్. లక్ష్మీనారాయణతో పాటు మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరిక



<u>మధిర, డిసెంబర్ 27, ప్రభాతవార్త :</u>

మధిర మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన పలు పార్టీల నుండి 15కుటుంబాల వారు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఈ చేరిక కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన కోట అప్పారావు, రాయబారపు చిన్న వెంకటేశ్వర్లు, పుట్టా ఏసోబు, వెల్లంకి నాని, మోదుగు చెంచయ్య, మోదుగు చిన్న పుల్లయ్య, మారిపోగు ఏసోబు, తాళ్లూరి భాస్కర్, దోమందుల శ్రీను, కోటా నాగేశ్వరరావు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వీరికి మల్లు భట్టి విక్రమార్క కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ. తెరాస ప్రభుత్వం ఉచిత హామీలు అని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ అన్ని కులాలను విస్మరించి కులానికి బర్రె, గొర్రె చెప్తూ కులాలను విభజించి పాలిస్తున్నారన్నారని ప్రజలకు సరైన పాలన అందించటంలో అధికారపార్టీ విఫలమైందని, అందుకే విసుగుచెంది. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా బాలరాజు, కర్నాటి రామారావు, షేక్ జహంగీర్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, సైతలిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు అద్దె భారాలు -ఐదు నెలలుగా అందని కిరాయిలు

### స్వంత డబ్బులు చెల్లిస్తున్నామంటున్న అంగన్‌వాడీ టీచర్లు

<u>నల్లగొండ టౌన్, ప్రభాతవార్త</u>

భవిష్యత్ ఉజ్వలంగా ఉండడానికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నారుల భవితకు బాటలు వేసు ్తన్న వాటి నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ద తీసుకోవడం లేదు. జిల్లాలో 40 శాతం అద్దె గదుల్లోనే ఇబ్బందుల మధ్య నడుస్తున్నాయి. పథకాలు సమర్ధంగా అమలు కావాలంటే తగిన వసతులుండాలి. ఏళ్ల తరబడి మౌళిక సదుపాయాలు కల్పించడం లేదు. దీంతో శిశు వికాసానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. గత ఐదు నెలల నుండి ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లకు అద్దె బకాయిలను విడుదల చేయకపోవడంతో తమ స్వంత డబ్బులను అద్దె భవనాల యజమానులకు చెల్లిసు ్తన్నామని పలువురు అంగన్‌వాడీ టీచర్లు పేర్కొంటున్నారు. జిల్లాలోని 2093 అంగన్‌వాడీ కేంద్రాలకు నిత్యం దాదాపు వేలాది మంది చిన్నారులు వెళ్తున్నారు. కేంద్రాల్లో 40 శాతం మేర అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. గతంలో దీనికి రెట్టింపు సంఖ్యలో అద్దె భవనాల్లోనే ఉండేవి. ప్రాథమిక పాఠశాలలో అనుసంధానం చేయడంతో చాలా వరకు కేంద్రాలను అక్కడి నుండి తరలించి కొనసాగిస్తున్నారు. పాఠశాలల్లో, సొంత భవనాల్లో



నడుస్తున్న వాటికి కొంత మేర సౌకర్యాలున్నాయి. జిల్లాలోని 2093 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాల ఆవరణ, స్వంత భవనాల్లో 1253 ఉన్నాయి. 769 అద్దె అంగన్‌వాడీ భవనాలలో కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీలకు జిల్లాలో సొంతంగా కేవలం 71 భవనాలు మాత్రమే ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం అద్దె రే. 750, పట్టణ ప్రాంతాల్లో రూ. 3 వేల వరకు చెల్లిస్తున్నారు. అక్కడా కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ ్బందులు పడుతున్నారు. కరోనా ప్రభావంతో చిన్నారుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాల్సి వస్తుంది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో ఒకటి, రెండు అక్కడే కానిస్తున్నారు. దీంతో అపరిశుభ్రత వాతావరణం ఏర్పడుతుంది. ఈగలు, దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు చాలా కేంద్రాల్లో పంపకాలూ లేవు. మిషన్ భగీరథ పైపులైన్లు వేసినా చాలాచోట్ల శుద్ధి నీరు రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక పోషన్ అభియాన్ పేరిట కార్యక్రమాలు చేపడుతున్నా పౌష్టికాహారం సకాలంలో కేంద్రాలకు అందడం లేదని పలువురు అంటున్నారు. కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడంతో ప్రతి జిల్లాకు కొన్ని కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదనలు కోరింది. దీంతో జిల్లాల నుండి సంబంధిత పాఠశాలల ఆవరణల్లో స్థలం కేటాయించి కొత్త భవన నిర్మాణాలకు నిధుల మంజూరుకు గాను ప్రతిపాదనలు పంపారు.

### మౌలిక సదుపాయలు కల్పించేందుకు కృషి: సుభద్ర, ఐసిడిఎస్ పిడి



అంగన్ వాడీ కేంద్రాలు కొన్నిచోట్ల అద్దె భవనాల్లో నిర్వహించాల్సి వస్తుంది. చిన్నారులకు మౌళిక సదుపాయాలకు కల్పనకు కృషి చేస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాల ఆవరణల్లోనే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కొత్త భవనాల కోసం ప్రతిపాదనలు పంపించాం. అంగన్‌వాడీల అద్దెల బకాయిల విషయంపై డైరెక్టరేట్ ఆఫ్ చిల్డ్రన్ వెల్ఫేర్‌కు ప్రతిపాదనలు పంపించాం.

## దామోదర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



<u>కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:</u>

మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని స్వగృహంలో వారు కలిసారు. ఇటీవల దామోదర్‌రెడ్డి మోకాల మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్నారని తెలుసుకుని వారు వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్, కామేపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేవుండ్ల రామకృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, కామేపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా లాలునాయక్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

<u>కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:</u>

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కామేపల్లి మండల నాయకులతో పాటు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయాలపై సుదీర్ఘంగా వివరించి కాంగ్రెస్ నాయకులు రాబోయే రోజులలో ఇల్లందు పై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని తెలిపారు. పాదయాత్రను భద్రాద్రి రాముల వారి సన్నిధి నుండి ప్రారంభించాలని వారు రేవంత్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్, కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట్‌ప్రవీణ్‌కుమార్ నాయక్, కామేపల్లి మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్



దమ్మాలపాటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, కిసాన్‌సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలు నాయక్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్‌సింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 30న అర్చక పరీక్ష విధానంపై అవగాహన సదస్సు

<u>నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో జనవరి 6, 7 తేదీలలో నిర్వహించే అర్చకపరీక్ష విధానంపై ఈనెల 30న హైద్రాబాద్‌లోని కాచిగూడ తుల్జాభవన్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున ్నట్లు అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ మంగళవారం తెలిపారు. వైదిక స్మార్త, శైవ, పాంచరాత్ర, వైఖానస తదితర ఆగమశాస్త్ర పండితులచే అర్చక పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




## అకారణంగా ఎస్పైని బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):



చుంచుపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్సైని మాల సామాజిక వర్గానికి చెందిన దళితుడని చులకన చేసే విధంగా అకారణంగా అక్రమంగా బదిలీ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, పార్లమెంట్‌లో ఎంపీ నామా ఎస్సీ వర్గీకరణపై స్పందించిన తీరుపై జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ నిప్పులు చెరిగారు. రామవరంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి మాల సామాజిక వర్గాన్ని విస్మరిస్తూ అణిచివేత ధోరణికి పాల్పడుతుందని ఆరోపించారు. మేమంతా తెలంగాణ ఉద్యమకారులం, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులమైనప్పటికీ తప్పనిసరిగా పరిస్థితుల్లో మా ఆవేదన వెల్లడిస్తున్నామని, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మాట తప్పి తానే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించినప్పటికీ తెలంగాణ సాధించిన నాయకుడు ఆ పదవికి అర్హుడు అయినందున మేమేమీ మాట్లాడలేదని అన్నారు. కానీ సీఎంకేసీఆర్ దళితులకు మోసం చేస్తున్నారని, తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రాము, దాసరి అశోక్, శ్రీకాంత్, మూర్తి, సోమరాజు, సురేష్, భరత్, శ్రీనివాస్, విజయ్, శివ, కార్తీక్, ఈశ్వర్, కనకరాజులు పాల్గొన్నారు.

## ధాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభం

జూలూరుపాడు, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సొసైటీ ఛైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీపీ లావుడ్యా సోనీలు ప్రారంభించారు. వెంగన్నపాలెం ఎంపీటీసీ మధుసూదన్‌రావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, సర్వనేని పుల్లారావు, జవహర్‌లాల్, రాము, కిరణ్, తిరుపతి, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రేపు మాలమహానాడు జాతీయ కమిటీ సమావేశం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):



ఈ నెల 29వ తేదీన విజయవాడలో జరిగే మాలమహానాడు జాతీయ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ అన్నారు. తాడేపల్లి గూడెంలో ఉన్న రాజగృహ సమావేశ మందిరంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు, సీనియర్ నాయకులు, అభిమానులతో సమావేశం ఉంటుందని, సమన్వయ కమిటీ కన్వీనర్‌గా సాదే దేవీద్‌రాజు వ్యవహరిస్తారని అన్నారు. మాలనాడు ఉద్యమంలో అంకితభావంతో, సేవాభావంతో, క్రమశిక్షణతో పనిచేసే నిబద్ధత గల నాయకత్వాన్ని పునర్నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా మండల పూజ - 5 వేల మందికి అన్నదానం

పాల్వంచ, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):



పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రాత్రి అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి నగర సంకీర్తనగా బొల్లోరుగూడెం రామాలయం నుంచి పాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. కన్నె స్వాములు కన్య జ్యోతులు పట్టుకొని ఊరేగింపు ముందు భాగానపాల్గొన్నారు. దీక్ష పొందిన అయ్యప్పలు నిప్పులలో నడిచి అగ్నిపునీతులయ్యారు. ఈ సందర్భంగా 5 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, మేడిద సంతోష్‌గౌడ్, కాల్వ భాస్కర్, బండెల శ్రీనివాస్, బండి లక్ష్మణ్, మిర్యాల కమలాకర్, కనగాల రాంబాబు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థినిని అభినందించిన చలువాది ప్రకాష్

పాల్వంచ, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):



పాల్వంచ శాస్త్రీ రోడ్‌లో ఉన్న జగదాంబ స్వీట్ షాప్ కోలారియా బాలకృష్ణ - గాయత్రి దంపతుల కుమార్తె కొలారియా మనీషా మెడికల్‌లో గవర్నమెంట్ డెంటల్ కాలేజీ విజయవాడ ఎన్‌టీఆర్ యూనివర్సిటీలో ఫస్ట్‌ర్యాంక్ తెచ్చుకుంది. దీంతో ఆశీస్సుల కోసం పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ దగ్గరకు వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనీషా చదువులో చాలా కష్టపడి చదివి ఈ ర్యాంకు తెచ్చుకుందని, ఆమె ఇంకా ముందు ఉన్నతమైన చదువులు చదివి ఇంకా మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. కష్టపడి మెడిసిన్‌లో మంచి ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన కలెక్టర్

నెక్కొండ, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)



మండలంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ గోపి పరిశీలించారు. మండలంలోని ఎంపిపిఎస్ పనికర, ఎంపిపిఎస్ నెక్కొండ, జడ్పిహెచ్ఎస్ నెక్కొండ పై పాఠశాలలను సందర్శించిన సందర్భంగా ఎంజీఎన్ఆర్‌జీఎస్ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి జనవరి 5వరకు పూర్తి చేయాలని 7న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీర్ సిబ్బందికి సర్పంచ్‌లకు, ఎస్ఎంసీలకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల సందర్శనతో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి, జెడి అగ్రికల్చర్ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ యమునా రంజిత్‌రెడ్డి, కలెక్టర్ గోపి, నెక్కొండ నుంచి ఊర చెరువు వరకు సుమారుగుగా 1500 మీటర్ల సైడ్ డ్రైనేజీలు కావాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.

## రైతులను లూటీ చేస్తూ... కార్పొరేట్లకు మాఫీ నా...?

### మోడీ ప్రభుత్వం పై సీపీఎం ధ్వజం

### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

ఖమ్మం, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):

పేద రైతులు, వ్యవసాయ కూలీలను లూటీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు మాత్రం రూ. లక్షల, కోట్ల రుణమాఫీ చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు యలమంచిలి రవీంద్రనాథ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మంగళవారం పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ లెక్కల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు రూ. 32లక్షల కోట్ల రుణాలను కార్పొరేట్లకు మాఫీ చేస్తే పేద రైతులకు ఒక్క పైసా రద్దు చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులు, పేద రైతుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 29 నుండి 31వరకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 29 సాయంత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరౌతున్నట్లు తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఈ నెల 29న బహిరంగసభకు లక్షలాది ప్రజానీకం తరలిరానున్నట్లు తెలిపారు. స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి బహిరంగసభా స్థలి వరకు వేలాది మందితో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో 3వేల మంది రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాత్, 2వేల మంది కళాకారులు తమ కళారూపాలతో ఆకట్టుకుంటారని వివరించారు. ఈ ప్రదర్శనలో మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరాఘవన్, బి వెంకట్, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగసభ ప్రదర్శనను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చిస్తామన్నారు. వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. వ్యవసాయ కూలీల పనికల్పనకు పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చేలా కేంద్రం చర్యలు ఉన్నాయన్నారు. రోజుకు రూ. 245చొప్పున 100రోజులు మాత్రమే పని కల్పిస్తున్న కేంద్రం దీనిలోనూ అనేక ఆంక్షలు పెడుతోందన్నారు. ఇప్పటికీ అనేక మందికి వ్యవసాయ కూలీ లేక నగరాలు, పట్టణాలకు వచ్చి అడ్డా కూలీలుగా జీవనోపాధి పొందుతున్నారని, పని దొరికితే సరే... లేదంటే పస్తులుంటున్నారని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ రోజు వారీ వేతనం కేరళ రాష్ట్రంలో గరిష్టంగా రూ. 291లు ఉందన్నారు. మన రాష్ట్రంలో క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2080లు ఉండగా కేరళలో ఈ ధరకు అదనంగా క్వింటాలు రూ. 800లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలు, రైతులకు అనేక వెసులుబాటు కల్పిస్తున్న ఆ రాష్ట్ర విధానాలను వివరించేందుకే కేరళ ముఖ్యమంత్రిని బహిరంగ సభకు ఆహ్వానించినట్లు తెలిపారు. కార్పొరేట్లకు 25పైసల లోపు వడ్డీకి రుణాలిస్తున్న కేంద్రం రైతుల రుణాల గురించి పట్టించుకోవడం లేదని, ప్రైవేట్‌గా నూటికి రూ. 5కు వడ్డీలు తెచ్చుకొని రైతులు అవస్థపడుతున్నారన్నారు. 2021లోనే దేశవ్యాప్తంగా 27వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఎస్ఈజీఎస్‌లో 22శాతం నిధుల కోత విధించినట్లు చెప్పారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వర్లు, విద్యా వేత్త ఐవీ రమణరావు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వై విక్రమ్, పిట్టల రవి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, యర్రా శ్రీకాంత్, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి పద్మ, మాచర్ల భారతి, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, మెరుగు రమణ, యూస్సీ, సీఐటీయు జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో స్నేహాభావం పెరుగుతుంది

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామశివారున కడియం ఫౌండేషన్ వారి సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో ఈనెల 15న ప్రారంభమైన ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా మంగళవారం ఎంపీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గాదెపాక సుధాకర్‌బాబు మాట్లాడుతూ క్రీడల ద్వారా శరీర ధారుడ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యంతోపాటు క్రీడాకారుల మధ్య స్నేహాభావం పెరుగుతుందన్నారు.

## క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తేవాలి

### - అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 ప్రభాతవార్త :**
క్రీడాప్రాంగణాలను ఉపయోగంలోకి తీసుకరావాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తెలిపారు. మంగళవారం మండలంలోని



పాముమూరు గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామంలోని పల్లెప్రకృతివనం, కమ్యునిటీ ప్లాంటేషనన, నర్సరీ, క్రీడాప్రాంగణం మొదలగు వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. క్రీడాప్రాంగణంలో క్రీడలు ఆడుటకు అనుకూలంగా ఎర్రమట్టి పోసి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నర్సరీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో ఎన్.వసంత, ఇన్‌ఛార్జి ఎంపీడీవో దాసరి కృష్ణ, ఏపీవో ప్రేమయ్య, సర్పంచ్ కోతి రేణుక, రాములు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, టీఏలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**జనగామ రూరల్, డిసెంబరు27 ప్రభాతవార్త :**
పిన్నింటి కావ్యశ్రీ–బాపురెడ్డి దంపతుల కుమార్తె సహస్ర రెడ్డి జన్మదిన వేడుకలు జనగామలోని వర్ధన్ అనాథ ఆశ్రమంలో మంగళవారం



జరుపుకున్నారు. ఈసందర్భంగా అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఖలీల్‌బేగం ఆజాం, బీఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి కరుణాకర్, బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొని అనాథలకు అండగా ఎల్లప్పుడు ఉంటామని తెలిపారు.

## గుండెపోటుతో ఆరవ తరగతి విద్యార్థిని మృతి

**బచ్చన్నపేట, డిసెంబరు27 ప్రభాతవార్త :**
మండలంలోని పోచన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోచన్నపేట గ్రామంలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న నిలిగొండ అంజనేయులు-లక్ష్మీ దంపతుల కుమార్తె సౌమ్య స్థానిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతుంది. మంగళవారం ఉదయం 5.30గంలకు గుండెపోటుతో మరణించింది. దీంతో ఈవిషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ గురువులతో కలిసి వచ్చి పుష్పగుచాసచలతో సంతాపం ప్రకటించడంతో చిన్నారి మృతిపట్ల స్థానికులు బోరున విలపించారు.

## ఆయిల్‌ఫామ్ లక్ష్యాలు వెంటనే పూర్తిచేయాలి

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఆయిల్‌ఫామ్ సాగులో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, వ్యవసాయ అధికారులు, ప్లాంటేషన్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్‌ను జిల్లా వ్యాప్తంగా కేటాయించిన లక్ష్యం 6వేల ఒకవంద ఎకరాలు కాగా, ఇప్పటివరకు 3400ఎకరాలకు డీడీలు సంబంధిత రైతులనుంచి వచ్చాయని వారికి మెటీరియల్ డ్రిప్ తదితర సామాగ్రిని వెంటనే అందించాలని ఆయన ఆదేశించారు. ప్లాంటేషన్, ఇన్స్టాలేషన్ తదితర పనులను పూర్తిచేసి వెంటనే రోజువారి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఆయిల్‌ఫామ్‌లో జిల్లాలు మొదటిస్థానంలో నిలిపేందుకు అందరు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ప్లాంటేషన్ మెటీరియల్ సరఫరాలలో వెనుకబడిన కంపెనీ ప్రతినిధులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే లక్ష్యాలు పూర్తి చేసేందుకు సిబ్బందిని అధికంగా నియమించాలని, ఎట్టిపరిస్థితుల్లో పనుల్లో జాప్యం చేయకూడదన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి కెఆర్.లత, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, హార్టికల్చర్ అధికారులు, బిందు సేద్య పరికరాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉప్పుగల్లు గ్రామ కార్యదర్శిని సస్పెండ్‌చేసిన అదనపు కలెక్టర్

### - విధుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు

### - అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

**జఫర్‌గఢ్, డిసెంబరు27 ప్రభాతవార్త :**
విధుల్లో అలసత్వం వహిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని జనగామ అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ హెచ్చరించారు. మంగళవారం జఫర్‌గఢ్ మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో (నర్సరీ, తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పూర్తి చేయనందుకు) నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను గ్రామ కార్యదర్శి ప్రశాంత్‌ను సస్పెండ్ చేయాలని ఎంపీడీవో, ఏపీఎం, టీఏలకు షోకాజు నోటీసులు జారీచేయాల్సిందిగా సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేయాలని, ఎలాంటి డివియేషన్స్ సహించేది లేదన్నారు. నర్సరీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు భాగున్నాయన్నారు. తీగారం గ్రామంలో మన ఊరు మనబడి పనులను తనిఖీచేశారు. పనులు కలరింగ్, పవర్ ప్లాంటేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రేపు సాయంత్రంలోగా మన ఊరు మనబడి పనుల్లో కలరింగ్, పవర్‌ప్లాంటేషన్ పూర్తిచేయాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడాప్రాంగణం పనులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, మెయింటెనెన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, ఎంపీడీవో శ్రీధర్, స్వామి పాల్గొన్నారు.



## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**జఫర్‌గఢ్, డిసెంబరు27 ప్రభాతవార్త :**
వెనుకబడిన విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నోడల్ ఆఫీసర్ ఫర్వేజ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించడం జరిగిందని, పాఠశాలలను సందర్శించినప్పుడు గణిత, ఇంగ్లీష్‌లో మెరుగుగా ఉన్నారని, తెలుగులో కొంత ప్రగతి తక్కువగా ఉందని తెలిపారు. తెలుగు బోధనపై ఎక్కువగా చొరవ చూపాలని టీఎల్ఎం పాఠ్యాంశానికి అనుబంధంగా ఉండాలని విద్యార్థులకు ప్రత్యక్ష బోధన బోధనోపకరణల ద్వారా అందించాలని అన్నారు. సమావేశంలో తిమ్మంపేట హెచ్ఎం శోభారాణి, జడ్పీహెచ్ఎస్ జఫర్‌గఢ్ హెచ్ఎం వై.ప్రతాప్‌రెడ్డి, ఆర్పీలు మహేందర్, మధుకర్, సీఆర్పీలు స్వామి, సాంబయ్య, సునీత, రమాదేవి పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.



## చనిపోయిన అభ్యర్థుల కుటుంబంలో ఉద్యోగం కల్పించాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 ప్రభాతవార్త :**
పోలీస్ నియామకాల్లో చనిపోయిన అభ్యర్థులకు నివాళి అర్పిస్తూ బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక గాంధీ చౌరస్తా నుంచి శివునిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం చేపట్టిన పోలీసు నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభిస్తుందని విమర్శించారు. లాంగ్‌జంప్ 3.8మీటర్లకు తగ్గించాలని, చనిపోయిన అభ్యర్థుల కుటుంబాలకు 50లక్షల నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రన్నింగ్, షాట్‌పుట్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష రాసే అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర హోం మంత్రి, సీఎం వెంటనే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని వెంకటస్వామి కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు బివిఎఫ్ కన్వీనర్ మోకినపల్లి చక్రపాణి, నీరటి దీపక్‌రాజ్, బీవీఎఫ్‌సభ్యులు అభిలాష్, అశోక్, వినయ్, రంజిత్, బన్నీ, చంటి, రాజేష్, సన్నీ, అన్వేష్ పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, డిసెంబరు27 ప్రభాతవార్త :**
1990-91 బ్యాచ్‌కు చెందిన మిత్రులు వారితోటి స్నేహితుడు బడిక శ్రీనివాస్ మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందచేశారు. ఈసందర్భంగా తోటిమిత్రుడు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.23,500లను అందించారు. ఈ కార్యక్రమంలో నీలపవన్ ప్రసాద్, ఆముదాల భూపాల్‌రెడ్డి, సందెల శ్రీధర్, పెద్ద చిట్టిరవీందర్‌రెడ్డి, బొమ్మ నర్సింహులు, కామెడీ లింగారెడ్డి పాల్గొన్నారు.



# మెయిన్‌వర్క్‌షాప్‌లో డైరెక్టర్ ఈఅండ్ఎం పర్యటన

**- అధికారులు, సిబ్బందికి సూచనలు చేసిన డైరెక్టర్ సత్యనారాయణరావు**



*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌లోని మెయిన్ వర్క్‌షాప్‌ను డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు పరిశీలించారు. మంగళవారం వర్క్‌షాప్‌లో కన్వేయన్ రోలర్స్ తయారీ విధానాన్ని ఆయన పరిశీలించారు. రోలర్స్ తయారీ విధానంలో పాటిస్తున్న నాణ్యత, రక్షణ విధానాలను పరిశీలించి కార్మికులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. గత పర్యటనలో సూచించిన విధానాలను ఖచ్చితంగా పాటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా నాణ్యతతో పాటు సేఫ్టీ నియమాలను పాటిస్తూ అధిక ఉత్పత్తి సాధించాలని సూచించారు. వర్క్‌షాప్ మొత్త ం కలియ తిరిగారు. యంత్రాల పనితీరును, అవి ఉత్పత్తి చేరస్తున్న విధానాలను పరిశీలించి పనిగంటలు వృధా కాకుండా చూసు కోవాలని సూపర్‌వైజర్లు, అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం ఎల్‌వీ గణపతిరావు, ఎస్‌వోటు డైరెక్టర్ సూర్యకుమార్, జీఎం ట్రాన్స్‌ఫోర్ట్ దామోదర్, ఎస్‌వోటు జీఎం కేవీ రావు, మెయిన్ వర్క్‌షాప్ డీజీఎం రాజీవ్‌కుమార్, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, హమీద్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



## చట్టసభల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

*సుజాతనగర్, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:* బీసీ రిజర్వేషన్లు పెంచి బీసీలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహజంచారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రంలో బీసీ వర్గాల జనాభా 50 శాతానికి పైగా ఉంటే విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. 75 ఏండ్లుగా బీసీలకు తమ వాటా దక్కట్లేదన్నారు. 8 శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన ఈడబ్ల్యూఎస్ అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కేంద్రం కల్పించిందని గుర్తు చేశారు. బీసీ కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 75 ఏళ్లుగా బీసీ సమాజాన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు మోసం చేస్తున్న వైనాన్ని బీఎస్పీ ఎండగడుతుందని స్పష్టం చేశారు. మండల అధ్యక్షుడు గుండేటి ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు కత్తి బాలకృష్ణ, బానోత్ వాసు, బుర్రి రవిచంద్ర, ఎస్‌కే సమీర్‌లు పాల్గొన్నారు.




## మంచినీటి సమస్యను తక్షణం పరిష్కరించాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*



పాల్వంచ యాక్సిస్ బ్యాంక్ వెనుక చాకలి బజార్‌లో పదిహేను రోజుల నుంచి తాగునీరు రాక స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు వెళ్లి ఎడవల్లి కృష్ణకు వివరించగా తక్షణం అక్కడి ప్రాంతానికి వెళ్లి ఆర్అండ్‌బీ సిబ్బందిని పిలిపించి వెంటనే పైపులైఊన్‌సమస్య లోపాలు ఉన్నాయా ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా పరిశీలించి ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చేయాలని చెప్పారు., వెంటనే డీఈని కలిసి నీటి సమస్య మరలా పునరావృతం కాకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పాల్వంచ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాషా, కొండం వెంకన్న గౌడ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

*చుంచుపల్లి, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలో గిరిజన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, 1/70, పీసా చట్టాలు 2006 అటవీ హక్కు, చట్టాలను తూట్లు పొడుస్తున్నారని, భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని సర్వ హక్కులు గిరిజనులవే అయినా వాటిని అమలు చేయని అధికారులు, పాలకులు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన చట్టాలు అమలు జీవో నంబర్3ని పునరుద్ధరించాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్ అన్నారు. చుంచుపల్లిలో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గిరిజన హక్కుల పరిరక్షణ వైద్య, విద్య, తదితర అంశాలపై రాష్ట్రపతితో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో గిరిజన చట్టాలు, నిర్వీర్యం అవుతున్నాయని 1/70 చట్టం, పెసా చట్టాల ఉల్లంఘన, 2006 అటవీ హక్కు చట్టాన్ని పాలకులు కాలరాస్తున్నారని, గిరిజనులపై హత్యలు, హత్యాచారాలు దాడులు అధికమయ్యాయని, ఎస్టీ అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలు చేయడం లేదని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు విద్య, వైద్య, రోడ్డు రవాణా వ్యవస్థ సరిగా నేటికీ అందడం లేదని ఏజెన్సీలో గిరిజనేతరులకు పట్టాపాస్ పుస్తకాలు, రెవెన్యూ అధికారులు సక్రమంగా జారీ చేస్తున్నారని గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల వల్ల భూ ఆక్రమణలు పెరిగాయని అన్నారు. జిల్లాలో పటిష్టంగా చట్టాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్ నాయక్, రవి, వీరన్న, వెంకట్రాం నాయక్, రాందాస్, బాలు, మోహన్ నాయక్, భీమా నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## వ్యవసాయ కారిమ్రక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదండి చేయండి

*చంద్రుగొండ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*



వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాపసభలు ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని దుబ్బతండ, గుర్రాయిగూడెంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ కార్మికుల పట్లకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం 29న ప్రజా ప్రదర్శన గొప్ప బహిరంగ సభ ఖమ్మం పట్టణంలో జరుగుతుందని అన్నారు. ఇంటికో మనిషి, ఊరికో బండి తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, కాక సీత, హనుమంతు, వీరస్వామి, రమేష్‌లు పాల్గొన్నారు.

## కోలిండియా అఫెక్స్ జేసీసీ సమావేశంలో బీఎంఎస్ నాయకులు

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*




నేటి కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశంలో బీఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కోలిండియా కంపెనీ దేశం కోసం ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేసి లాభాలను ఆర్జించడం మంచిది, మెచ్చుకోదగినదని, లాభాల్లో ప్రధాన వాటాదారులకు కాంట్రాక్టు కార్మికులకు వారి వాటా ఇవ్వాలని, పారిశ్రామిక అశాంతిని నివారించడానికి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి వెంటనే జేబీసీసీఐ సమావేశానికి పిలవాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల కోసం చర్యలు తీసుకోవాలని, బయోమెట్రిక్ హాజరు ఉండాలని, రికార్డులను సీఐఎల్ కంపెనీ, కాంట్రాక్టర్ ఇద్దరూ నిర్వహించాలన్నారు. హైపవర్ కమిటీ వేతనాలు ఖచ్చితంగా ఇవ్వాలని, పీఎల్ఆర్ బోనస్ ప్రతీ సంవత్సరం చెల్లించాలని, వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సౌకర్యాలు కల్పించాలని, సీఎంపీఎఫ్ అమలు చేయాలని అన్నారు.

## కోలిండియా స్థాయి పోటీలను తిలకించిన రజాక్

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:* శ్రీరాంపూర్ ఏరియాలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ప్రగతి స్టేడియంలో నిర్వహిస్తున్న బాడీ బిల్డింగ్ , వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు. శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డిలను ఆయన కలిశారు. టీబీజీకేఎస్ అదినాయకత్వం యాజమాన్యంతో మాట్లాడి మహిళలకు కూడా బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, అవకాశం ఇప్పించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణి పార్టిసిపేట్ చేస్తున్న ప్రతీ ఒక్కరూ, మంచి ప్రతిభ కనపర్చి కోలిండియాలో సింగరేణి పేరును ముందు వరుసలో నిలబెట్టాలని అన్నారు. భీముడు, మోహన్‌రెడ్డి, లిక్కి చంద్రశేఖర్, చిరంజీవి, మాన్విత, రమాకాంత్, అజీజ్, శ్రీనివాస్ అశోక్, వెంకటేశ్వర్లు, డి.రాజు, పాల్గొన్నారు.




## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. చింతూరు గ్రామస్తులు దాశ్యం శేషావతారం, పద్మజ దంపతులు, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో లక్ష్మీనగరం వాస్తవ్యులు వాకచర్ల వెంకటరావు (బుజ్జి), వారి కుటుంబసభ్యులు పెరుగును దానం చేశారు. ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## చలో ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తూ వచ్చిన సొమ్ముని బ్యాంకు రుణాలు మాఫీ పేరుతో బడా పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నదని పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా మారుతున్నారని, రోజువారి కూలి చేసుకునే కార్మికులు, వ్యవసాయ కార్మికులు పనులు దొరకక పస్తులు ఉంటున్న కరోనా సమయంలో కూడా లక్షలాది కోట్లు సంపాదిస్తూ అధాని, అంబానీలు, ప్రపంచంలోనే కుబేర్లుగా మారుతున్నారని, ఈ విధానాలను నిరసిస్తూ ఈనెల 29న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, పి.సంతోష్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.లక్ష్మి, యు.జ్యోతి, ఎన్ నాగరాజు, ఫిరోజ్, భూపెందర్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా కౌషిక్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

వై.ఎస్.ఆర్.తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆవుల కౌషిక్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీ వ్యవస్థాపకురాలు షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు నాగరాజు చక్రవర్తి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా విద్యార్థివిభాగం అధ్యక్షుడు నవనూని భవీన్‌కుమార్ నియామక పత్రాన్ని కౌషిక్‌రెడ్డికు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌషిక్‌రెడ్డి మాట్లాడుతూ .. పార్టీ పటిష్టతకు సాయశక్తుల శ్రమిస్తానని, విద్యార్థుల సమస్యలను పార్టీ తరుపున బహిర్గతం చేస్తూ సమస్యల పరిష్కార దిశగా పోరాడుతానని అన్నారు. ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వామనవతారములో పర్ణశాల రామయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు మంగళవారం వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరకు శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు ధానంగా స్వీకరించి మూడు లోకాలను కొలిచి బలి చక్రవర్తి యొక్క అహాన్ని అణిచి అనుగ్రహించాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలుగుతాయని పురాణాలు చెపుతున్నాయి. వామనవతారంలో ఉన్న స్వామివారిని అనేకమంది భక్తులు, యాత్రికులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం జరిగింది. తిరు ఆరాధన, స్వామి వారి యొక్క ఆరగింపు తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు అర్చకులు ఎస్.కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, భరద్వాజాచార్యులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం శ్రీస్వామి వారు పరుశురామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## భద్రాచలంను మేజర్‌గ్రామ పంచాయతీగానే కొనసాగించండి

**-రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లికి వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలంను మేజర్ గ్రామపంచాయతీగాను కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌కు స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణాన్ని మూడు ముక్కలుగా మూడు గ్రామపంచాయతీలను విభజించి ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 45ను రద్దు పరచాలని కోరారు. భద్రాలం మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగిస్తూ అతిత్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని కూర్చాలని భద్రాద్రి ప్రజల పట్ల విన్నవించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

## స్పీడ్‌బ్రేకర్‌లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిపై ఉన్న స్పీడ్‌బ్రేకర్‌లు (జీబ్రాలైన్స్) తొలగించిన వారిపై సంబందిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ .. కొందరు వ్యక్తులు జీబ్రాలైన్‌ను తొలగించడంతో ఇట్టి విషయమై ఆర్ అండ్ బీ ఈఈని సంప్రదించగా పొందన లేని నిర్లక్ష్యసమాదానం చెపుతున్నారని ఆయన దుయ్యబట్టారు. లక్ష్మీనగరంలోని ప్రధాన రహదారిపై తరుచూ ప్రమాదాలు సంబవించి అనేకమంది మృతిచెందడంతో ఆర్ అండ్ బీ అధికారులు ఇటీవల ప్రమాదాలను నివారించేందుకు జీబ్రాలైన్‌ను నిర్మించారని, అట్టి స్పీడ్ బ్రేకర్‌లను అనుమతి లేకుండా కొందరు తొలగించడాన్ని ఆయన తప్పుబట్టారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ఆ పార్టీ కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, కెల్లా శేఖర్, జీ.గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాస 3వ మహాసభలను జయప్రదం చేయండి

**-రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్య**



సారపాక, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలో సుందరయ్యనగరంలో పాపినేని సరోజని అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం జరిగిన జనరల్ బాడీలో ముఖ్య అతిధిగా వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు కూడా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఈ బహిరంగ సభలో ముఖ్య అతిధిగా కేరళ ముఖ్యమంత్రి పినరియ్ విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఖమ్మం పార్లమెంటు మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలుపైన ఈ బహిరంగ సభలో చెప్పబోతున్నారు. తెలంగాణ పేద ప్రజలకు పోడు భూమి డబుల్ బెడ్ రూమ్, స్థలాలు ఉన్నవారికి రూ.5లక్షలు ఇస్తానన్న హామీని నెరవేర్చాలని ఈ బహిరంగ సభలో ఘాటుగా చర్చకు రాబోతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రజలకు లేకుండా చేయాలని చూస్తుంది. కులాలతోటి అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకం వెంకటేశ్వర్లు, కౌవులూరి నాగమణి, బోళ్ళ ధర్మ, కనితి నాగయ్య, బత్తుల ఏడుకొండలు, చంద్ర, టి.కుమార్, బందెల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త మిరప వ్యవసాయానికి నాందిపలుకుతున్న ఎలైట్ ఎస్9 విత్తనం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



టేకులచేరువు గ్రామం నందు మిరప సాగు దారులు, రైతులను ఉద్దేశించి ఎలైట్ సీడ్స్ వారి మెగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎలైట్-ఎస్9 అనే కొత్తరకం మిర్చి విత్తనం ద్వారా అధిక దిగుబడి పొందడమే కాకుండా పంటపొలంలో వచ్చే నల్లి, ముడత, ఇతర పంట రోగాలకు సంబంధించిన వైరస్‌లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందని అందుకు నిదర్శనం స్థానిక రైతు తేజావత్ రమేష్ సాగుచేస్తున్న పంటనేనని తెలియజేస్తూ ఈ ప్రదర్శనలో సుమారు 300 మందికిపైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంల ఎలైట్ కంపెనీ ఆర్ఎం నరేందర్‌రెడ్డి, ఎస్ఓ వెంకన్న, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఒమిక్రాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-కరోన అవగాహన సదస్సులో**

**బీటీపీఎస్ చీఫ్ ఇంజనీయర్**

**బి.బిచ్చన్న**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*

ప్రతి ఒక్కరు ఒమిక్రాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా రోజు రోజుకు పలు దేశాల్లో ఒమిక్రాన్ బీఫ్ 7 వేరియంట్ విజృంభిస్తుందని తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) చీఫ్ ఇంజనీయర్ బి.బిచన్న అన్నారు. ఆయన మంగళవారం బీటీపీఎస్



ఆవరణలో జరిగిన కరోన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కరోన నిబంధనలు పాటించాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. కోవిడ్ పట్ల పరిశుభ్రత, అప్రమత్తతే ఔషదం అని, సమర్ధవంతంగా ఎదుర్కొనే ఆయుధం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసి ప్లాంట్ పరిధిలో పలు చోట్ల కరోనా అవగాహన ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎస్ఈలు బి.పార్వతి, దేవ ప్రసాద్, రమేష్‌బాబు, డీఈలు ఎస్వీ సత్య నారాయణ, ఆనంద్ ప్రసాద్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అఫీసర్ టి.రవీందర్‌రావు, బీటీపీఎస్ వైద్య బృంధం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*



మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ అడ్డా ఏఐటీయూసీ అనుబంధ ఆటో యూనియన్ నూతన కమిటీని మంగళవారం స్థానిక సమ్మక్క సారక్క గుడి వద్ద ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కొత్తపల్లి సత్యనారాయణ ఎన్నికయ్యారు. అదే విధంగా వైస్ ప్రసిడెంట్‌గా బత్తిని శ్రీను, సెక్రటరీగా రేగళ్ల వెంకటేలు ఎన్నికల్లో గెలుపొందినట్లు తెలిపారు.

## సింగరేణి ప్రయివేటు కన్వినెన్స్ డ్రైవర్లకు వేతన పెంపు సర్క్యులర్ అమలు చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న ప్రయివేటు కన్వినెన్స్ వాహన డ్రైవర్లకు వేతనాలు పెంపు, ఏరియర్స్ చెల్లింపుకు సంబంధించి ఇటీవల సింగరేణి యాజమాన్యం జారీ చేసిన తాజా సర్క్యులర్ అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఇంచార్జి ఎస్వోటూ జీంఎ రజాక్ పాషాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, ఆంగోతు మంగిలాల్, పెనుగొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*

ఈ నెల 29న పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం మణుగూరు మండలంలోని వాసవి నగర్ గిరిజన భవన్ నందు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల సోషల్ మీడియా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమైన సోషల్ మీడియా వారియర్స్ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

*అశ్వాపురం,డిసెంబర్26,ప్రభాతవార్త.*

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును సోమవారం అశ్వాపురంకు చెందిన గోగినపల్లి సైదులుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేతులమీదుగా అందజేశారు. వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, యువజన విభాగం మండల ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్,గొల్లగూడెం బీఆర్ఎస్ పార్టీ శాఖా అధ్యక్షుడు పసుల శివకృష్ణ యాదవ్,సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు తెలంగాణ భవన్ నందు మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన బి.రవికుమార్‌కు రూ.60లు, మణుగూరు మండలం కొత్తమల్లెపల్లి గ్రామానికి చెందిన దేగల రాధ రూ.40 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారిల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆర్.వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జావీద్‌పాషా, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి నవీనన, రామిడి రామిరెడ్డి, బాబ్ జానీ, హరిప్రసాద్, వేముల లక్ష్మయ్య, తాత రమణ, మున్నీ, బోశెట్టి రవిప్రసాద్, బానోతు రమేష్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా బిజేపి ప్రభుత్వంపై విప్ రేగా ఫైర్

**-మీకు అధికార బలముంటే మాకు**

**ప్రజల ఆశీర్వాద బలం ఉంది**

*మణుగూరు రూరల్ ప్రభాతవార్త :*




బిజేపి ప్రభుత్వంపై పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మంగళవారం సోషల్ మీడియా వేదికగా బిజేపి ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు.మోడీ ప్రభుత్వం అధికారంలో ఉన్నాము కదాఅని ఏమి చేసినా చెల్లుతుందను కుంటే పొరపాటే అన్నారు. బిజేపి కుట్రలను ఛేదిస్తామని,మీకు అధికార బలముంటే..మాకు ప్రజల ఆశీర్వాద బలంఉందని ఫేస్‌బుక్ ద్వారా కేంద్రప్రభుత్వ విధానాలపై ఫైర్ అయ్యారు. కేంద్రంలో,రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని,దమ్ముంటే కేంద్ర ప్రభుత్వాన్ని రద్దుచేసి..ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. అశాంతి రేపుతున్న బిజెపికి బుద్ది చెప్పాలని,మత రాజకీయ వ్యవస్థనురూపు మాపాలని విప్ రేగా సోషల్ మీడియాలో ఘాటుగా స్పందించడం పట్ల జిల్లా రాజకీయాల్లో సర్వత్రా చర్చ జరుగుతోంది.

# మాజీ నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు తాజా పర్యటన

**అడుగడుగునా అభిమానం...**

**వాడవాడలా పలకరింపులు**

**సంగంలో మంత్రి ఎర్రబెల్లి**

**అంగడంగడి**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

రాజకీయం అంటే కొంత మందికి రాజనీతి... జీవనభృతి. కాని ఎర్రబెల్లి దయన్నకు అది ప్రజలతో మమేకమయ్యే ఒక సోపతి. సేవ చేసే నిత్య వృత్తి. దయన్న అంటే ఓటర్లకు రాజకీయ నాయకుడు కాదు... ఒక ఆప్తుడు... మిత్రుడు కుటుంబ సభ్యుడు. అంతులేని ప్రేమను పంచే అభిమాన ఆత్మీయుడు అందుకే మాజీ నియోజకవర్గమైన ఆయనపపట్ల ఉన్న ప్రేమలో తాజాదనం తగ్గలేదు. చింతపల్లి గ్రామం, సంగెం మండలం గతంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు మూడు సార్లు గెలిచిన వర్ధన్నపేట నియోజజకవర్గంలో పరిధిలోని ప్రాంతం మంగళవారం సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో కాటమయ్య గుడి జాతర సందర్భంగా మంత్రి అక్కడికి వెళ్లడంలో చింతలపల్లి వాసులు దయన్న పట్ల అంతులేని ప్రేమని ప్రదర్శించారు. సంగెం మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి మంత్రి ఎదురు వచ్చి దయాకర్‌రావుని ఆహ్మానించారు. అడుగడుగునా పలకరిస్తూ ఇంటికి రమ్మంటూ దయన్నతో పాత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే మంత్రి దయాకర్‌రావు



కూడా అంతే ఉత్సాహంతో అభిమానంతో ఇంటింటికి వెళ్లి పేరు పెట్టి పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చింతపల్లిలో దయాకర్‌రావు అభిమాని బొమ్మ సదానందంగౌడ్ ఇటీవల తాటిచెట్టు మీద నుంచి పడి గాయాల పాలుకాగా నేడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సదానందంగౌడ్ ఆరోగ్యం గురించి అడి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. అనంతరం చింతపల్లి మాజీ సర్పంచ్ దుడ్డే దామోదర్ ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు. ఆ తర్వాత టీచర్ భానుమూర్తి నివాసానికి వెళ్లి పంతులు ఏం చేస్తున్నాడు, ఎక్కడున్నాడు అని అప్యాయంగా అడిగారు. చింతపల్లిలో గ్రామపంచాయతీ వద్ద ఉన్న హనుమాన్‌గుడిలో కొబ్బరికాయ కొట్టి కాలమయ్య గుడికి బయల్దేరి వెళ్లారు. కాటమయ్యగుడిలో ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంతో మంత్రితో పాటు ఎంపిపి కళావతి, నరహరి, ఎంపిటిసి పావని-యుగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జీ.బాబు, మండల పార్టీ అధ్యఓఉలు సారంగపాణి, రెడ్‌క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొడూరు సదయ్య, సంగెం పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్లతీగల రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు శర్మ, మండల రజక సంఘం అధ్యక్షులు మునుకుంట్ల మోహన్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి దర్శన్ ప్రారంభం

**- తొలి అడుగు రామగుండం గనులు - సింగరేణి పర్యాటకానికి ఆర్టీసీ చొరవతో శ్రీకారం**

ఇల్లెందు, ప్రభాతవార్త : దక్షిణ భారతదేశంలో ప్రగతి వెలుగులకు మూలకారణమైన సింగరేణి సంస్థ తెలంగాణలో గల అతిపెద్ద పరిశ్రమ. ఇక్కడి గనుల్లో జరగుతున్న బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ హిత చర్యలు తిలకించి ఆస్వాదించదగినవని, తెలంగాణ ఆర్టీసీ ఈ కేంద్రాలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తిస్తూ సింగరేణి దర్శణ్ పేరిట పర్యాటక యాత్రను ఏర్పాటు చేసింది. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్, పిఅండ్‌పి) ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్ బస్ భవన్‌లో తెలంగాణ దర్శణ్ బస్సును ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్టీసీ ఎండి సజ్జనార్‌తో కలిసి ప్రారంభించారు. సింగరేణిలో గల ఉపరితల గనులు, డంప్ యార్డులు, కృత్రిమ సరస్సులు, ఎకో పార్కుల వంటి అనే క సందర్శణీయ స్థలాలున్నాయని, భవిష్యత్తులో వీటిని కూడా సింగరేణి దర్శణ్‌లో చేర్చవచ్చని తెలిపారు. సింగరేణి సంస్థ 13 దశాబ్దాలుగా సేవలు అందిస్తుండగా, ఆర్టీసీ 9 దశాబ్దాలుగా సేవలు అందిస్తుంది. వినూత్న ఆలోచనలతో ప్రజల సౌకర్యం కోసం పాటుపడటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్శనకు వచ్చే ప్రయాణికులకు సింగరేణి దర్శణ్ ఒక తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందని కొనియాడారు.



సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.శ్రీధర్ ఆదేశాలతో జీడీకే-7, ఎల్ఈపి గనిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం, మైన్స్ రెస్క్యూ స్టేషన్లో ప్రయాణికుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అంటున్నారు. ప్రజలందరూ బొగ్గు గనుల్లో బొగ్గు వెలికితీతను, విద్యుత్తు తయారీ ప్రక్రియను తెలుసుకోవడానికి ఈ యాత్ర ఎంతో దోహదపడుతుందని అంటున్నారు. ఈ సందర్భంగా సింగరేణిపై రూపొందించిన బ్రోచర్‌ను ఆర్టీసీ ఎండి సజ్జనార్, డైరెక్టర్ ఎన్.బలరామ్‌లు ఆవిష్కరించారు. ఈ దర్శణ్ బస్సు ఈనెల 28న ఉదయం 6 గంటలక ఉజేబీఎస్ నుంచి బయలు దేరుతుందని తెలిపారు.




## డిప్యూటేషన్ రద్దు ఓ నాటకం

టేకులపల్లి, ప్రభాతవార్త: వసతి గృహాలలో పనిచేసే హెచ్‌డబ్ల్యుఓ ప్రధానోపాధ్యాయుల డిప్టేషన్‌లు రద్దు ఓ నాటకం అని పి డి ఎస్‌యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారి జె. గణేష్ ప్రకటనలో మంగళవారం తెలిపారు. గిరిజన శాఖ జిల్లా అధికారులు సందర్భరాహిత్యంగా విధ్యా సంవత్సరం ముగింపు సందర్భంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనకాలఅనేక అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. డిసెంబర్ 22వ తారీఖున ఈ నిర్ణయం వెలువడిందని కానీ రాత్రికి రాత్రే మారిపోయిందనే ప్రచారం కూడా జోరుగా నడుస్తుందన్నారు. డిప్టేషన్‌లు వేయడం కానీ రద్దు చేయడంలో కాని ఉన్నతాధికారుల ప్రయోజనాలు నెరవేరుతున్నాయే తప్ప విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని అన్నారు. అధికారులు డిప్టేషన్ రద్దు ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎస్ ఎఫ్ ఐ ఆవిర్భావ దినోత్సవం




టేకులపల్లి,ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్స వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షులు గార్లపాటి పవన్‌కుమార్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థి సంఘం ఆవిర్భావం నుంచి అనేక సమస్యలపై ఉద్యమించి తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.1970 లో కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో డిసెంబర్ 29వ తేదిన ఎస్ఎఫ్ఐ ఆవిర్భావం చెందిందన్నారు. అప్పటి నుంచి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. రాజీలేని ఉద్యమాలు చేస్తూ 53 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి,గుండాల, ఆళ్లపల్లి అంగన్వాడీ టీచర్లకు మండల పరిధిలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ పంచాయతీలో గల రైతువేదిక భవనంలో మంగళవారం టేకులపల్లి సీడీపీవో మంగతారం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. దశలవారిగా అభ్యాసన విధానంలో కొలప్రమాణం ప్రకారం 11,12గురించి మూడు మండలాలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏసీడీపీవో కె.అరుణకుమారి



హజరై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పిస్తూ బలహీన నవజాత శిశువును గుర్తించడం ఎలా,వారిని రక్షించడం ఎలా, ఆదనపు ఆహారం సరైన సమయంలో మొదలు పెట్టారా( 6) నెలలు నిండిన బిడ్డను నిర్ధారించుకోవడం, తల్లులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని,దీని వల్ల బరువు తక్కువ పిల్లలు, పోషణ లోపంతో బాధపడే పిల్లలు లేకుండా అందరు ఆరోగ్యవంతమైన పిల్లలు ఉండాలన్న లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మూడు మండలాల టేకులపల్లి,గుండాల, ఆళ్లపల్లి సూపర్‌వైజర్స్ ఎం. రోజా, కె. అనురాధ, కె. సక్కుబాయి, లక్ష్మి, కె. విజయకుమారి, కె. యశోదమ్మ, బి. నిర్మల, ఎండి ఖలీదాబేగం, జి. స్వరాజ్యలక్ష్మి, పోషణభియాన్ బిసి.యు నాగిరెడ్డి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలతో..గృహోపకరణాలు

**-నిరూపయోగ వస్తువులతో విద్యార్థుల నూతన ఆవిష్కరణలు -స్వచ్ఛ సర్వేక్షణ్‌పై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు**

### -పురపాలక కార్యాలయంలో ప్రదర్శన ఏర్పాటు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: అగ్గిపుల్ల, సబ్బుబిల్లా, కుక్కపిల్ల కవితకు కాదేది అనర్హం అన్నారు కవి శ్రీశ్రీ..అలాగే చెత్త చెత్తకాదు సద్వినియోగపరుచుకుంటే ఎంతో ఉపయోగం అనే నినాదంతో ముందుకెళ్లే పురపాలక ఆలోచనకు సరైన పద్ధతిలో





ముందుకెళ్తున్నారు విద్యార్థులు..నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని గ్రహించిన ఇల్లెందు పురపాలక పాలకులు, అధికారులు విద్యార్థులను చైతన్యపరిస్తే ఆపై వారి కుటుంబ సభ్యులను, పరిసరవాసులలో సైతం చెత్తపై సరైన చైతన్యం తీసుకురావడం సులభమని భావించారు. ఇంకే ముంది వేస్ట్ టూ బెస్ట్ అనే స్లోగన్‌ను విద్యార్థుల్లోకి తీసుకెళ్లి చైతన్యాన్ని తీసుకొచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో బాగంగా నిరూపయోగ వస్తువులతో, తడి పొడి చెత్తను నిరూపయోగంగా కాకుండా ఎలా వినియోగంలోకి తీసుకురావచ్చే అంశాలపై విద్యార్థులకు ప్రయోగాత్మక పరీక్షలను నిర్వహించారు. దీంతో విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, సలహాలు సూచనలతో విద్యార్థులు పేపర్లతో, ఇంట్లో వినియోగించి పడేసే వస్తువులను తీసుకుని పలు రకాల గృహోపకరణాలతో పాటు వివిధ వస్తువులను తయారు చేసే భళా అనిపించారు. విద్యార్థులు తయారు చేసిన ఈ వస్తువులను పురపాలక కార్యాలయం ఆవరణలో ప్రదర్శనగా ఏర్పాటు చేయడంతో ఇల్లెందు పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావలి తదితరులు వాటిని క్షణ్ణంగా పరిశీలించడంతో పాటు విద్యార్థుల ఆలోచనలకు ఆశ్చర్యముగ్దులయ్యారు. అంతే కాదు విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖణం, వ్యాసరచన పోటీల్లోను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతోపాటు వారి ఆలోచనలతో గీసిన చిత్రాలు ఎంతగానో ఆలోచింప చేశాయి. ఏది ఏమైనా విద్యార్థులు తలుచుకుంటే వేస్ట్‌టూ బెస్టే కాదు ఆల్వేస్ బెస్ట్ అనే దానిని నిరూపించి తీరుతారని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు



అన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత, కళాత్మకతను పాఠశాలలు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్తియా నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే కాలనీలో ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్తియా (ఆర్‌బీఎస్‌కే) మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాఠశాలలో ఉన్న 736 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తమ ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్ని జాగ్రత్తల గురించి తగు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వైద్య అధికారులు డాక్టర్ ఎం.మల్లన్న, డాక్టర్ ఆర్.అరుణ్‌కుమార్‌లు విద్యార్థుల ఎత్తు, బరువులను నమోదు చేసి ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సంఘాల సుధాకర్, ఫార్మసిస్ట్ అరుణ, ఏఎన్ఎం తార తదితరులు పాల్గొన్నారు.

## జేకే ఓసీలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం

ఇల్లెందు, ప్రభాతవార్త : ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిలో మంగళవారం చలికాలంలో తరుచూ వచ్చేటటువంటి ఆరోగ్య సమస్యలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించారు. సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ విజయరాజు అవగాహన కల్పించారు. రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక వ్యాధులచే బాధపడుతున్న ఉద్యోగులు, వైద్యులు తమకు సూచించిన ఔషదాలు తీసుకుంటూ ఆహారపు నియమాలు పాటించాలని, ఉదయం లేదా సాయంత్రం వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గని మేనేజర్ శివప్రసాద్, పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, ఎస్.రంగనాథ్, పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఉన్నతాధికారులను కలిసిన ఎమ్మెల్యే మెచ్చా





*అశ్వారావుపేట రూరల్/దమ్మపేట, ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం హైద్రాబాద్‌లో ఐటిడిఏ ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఐటిడిఏ సిఇ శంకర్‌ను కలుసుకున్న మెచ్చా అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ఇతర అభివృద్ధి విషయాలపై మాట్లాడారు. అదే విధంగా ఐటిడిఏ ట్రైకార్ మేనేజర్ కుంజ శంకర్‌రావును కలుసుకున్న మెచ్చా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎక్కువ శాతం గిరిజన ప్రాంతం కావున మా నియోజకవర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఎక్కువ శాతం ట్రైకార్ లోన్‌లు ఇవ్వాలని కోరారు.

# పేట కాంప్లెక్స్ పరిధిలో టిఎల్‌ఎం మేళ





*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో మంగళవారం టిఎల్‌ఎం మేళ కార్యక్రమం నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని నెహ్రూనగర్ పాఠశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యస సామగ్రి ప్రదర్శనను ఏర్పాటు చేయగా కాంప్లెక్స్ హెచ్‌ఎం సిహెచ్ నర్సింహారావు, తొలిమెట్టు మండల నోడల్ అధికారి ఎస్ పుల్లయ్యలు ప్రారంభించారు. మొత్తం 14 పాఠశాలల నుండి ప్రతీ పాఠశాలలో సబ్జెక్టుకు నాలుగు ప్రదర్శనలు తీసుకురావడం ప్రదర్శన ఆకట్టుకుంది. బోధనాభ్యసన సామగ్రితో ఉపాధ్యాయులు బోధించడం వలన విద్యార్థులలో ఊహాశక్తి పెరుగుతుందని, భావాలను అర్థం చేసుకోవడానికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి వీరేశ్వరరావు, కట్టా మధు, రాంప్రసాద్, ప్రభకరాచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గూడ్స్ ట్రైన్ ఢీకొని మహిళా రైతు మృతి

**- రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే మృతి జరిగినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణలు**

**- నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన కుటుంబ సభ్యులు**





*చంద్రుగొండ, ప్రభాతవార్త:*
గూడ్స్ ట్రైన్ ఢీకొని మహిళా రైతు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన మహిళా రైతు పొడియాల రామలక్ష్మి (55) మంగళవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం తమ పశువులను తోలుకొని చేనుకు వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి ఆనుకొని ఉన్న రైల్వే ట్రాక్ దాటేందుకు అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేరశారు. అప్పటి అధికారుల నిర్లక్ష్యంమో లేక కాంట్రాక్టర్ అనుభవం లేకపోవడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం నిర్మించడంతో బ్రిడ్జి కింద నీరు చేరి ఎటూ వెళ్లేందుకు వీలు లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేయడంతో ఆ బ్రిడ్జి కింద వర్షపు నీరు అడుగుల మేర నిల్వ చేరి ఉండటంతో ఆ బ్రిడ్జి గుండా వెళ్లే రావికంపాడు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు మరమ్మతులు చేయించాలని అధికారులకు విన్నవించుకన్న పట్టించుకోకపోవడంతో వారి నిర్లక్ష్యమే రామలక్ష్మి మృతికి కారణమైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రామలక్ష్మి రోజు మాదిరిగానే తన పశువులను తోలుకొని బ్రిడ్జి కింద నుంచి వెళ్తున్న క్రమంలో తను నడిచేందుకు నీరు బ్రిడ్జి కింద నిల్వ ఉండటంతో పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ దాటి వెళ్తున్న క్రమంలో సత్తుపల్లి నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న గూడ్స్ రైలు తగలడంతో పక్కనే రాళ్లపై పడి కాళ్లు విరిగి తలకు బలమైన గాయం కావడంతో అడ్డుగా వచ్చిన వాళ్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేస్తున్నా ఫలితం లేకపోయి రామలక్ష్మి మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. రామలక్ష్మి మృతి చెందడంతో రావికంపాడులో విషాదఛాయలు అలముకున్నాయి. రామలక్ష్మి కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకునేందుకు అటుగా వెళ్లిన వార్తా రిపోర్టర్‌తో గ్రామ పెద్దలు ఆసక్తికరమైన విషయాలు మీడియాకు తెలిపారు. రామలక్ష్మి ఆ రాముడు కన్నా ఎక్కువ కష్టాలు అనుభవించిందని అన్నారు. ఆమెకు చిన్నతనంలోనే పెళ్లి అవడంతో ఆరుగురు పిల్లలకు జన్మనిచ్చింది. అంతలోనే భర్త ముత్తయ్య మృతి చెందడంతో కుటుంబ భారం అంతా రామలక్ష్మి తన భుజాలపై వేసుకొని మహిళా రైతుగా అవతారమెత్తి వ్యవసాయం చేసుకుంటూ తన పిల్లల పెళ్లిళ్లు, పూరుళ్లు, పుణ్యాలు అన్ని చేసిన ఒక్క సెంటు భూమి అమ్మకుండా మగవాడి మాదిరిగా వ్యవసాయం చేసి కుటుంబాన్ని ఈదుకుంటూ వచ్చి తీరా ప్రశాంతంగా బ్రతకాల్సిన సమయంలో రామలక్ష్మి కానరాని లోకానికి వెళ్లడం కుటుంబానికే కాదు గ్రామానికి కూడా మంచి వ్యక్తిని కోల్పోయామని పలువురు పెద్దలు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామంలో కొందరు రామలక్ష్మిని ఆదర్శంగా తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇలాంటి మంచి వ్యక్తి మృతికి కారణమైన రైల్వే అధికారులపై చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తగు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి తల్లి తండ్రి రామలక్ష్మి అని భావించిన రామలక్ష్మి సంతానం ఆయోమయంలో పడి బోరున వినిపిస్తున్నారు. తండ్రి లేకపోయినా తల్లి కష్టపడి పెంచి అందరినీ ఓ ఇంటి వారిని చేసి చివరకు సంతోషంగా ఉండాల్సిన సమయంలో మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నారు.

## పెద్దగట్టు చైర్మన్‌ను సన్మానించిన నర్సింహారావు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*
దక్షిణాది రాష్ట్రాలలో అతిపెద్ద రెండవ జాతరగా గుర్తింపు పొందిన లింగమంతుల దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఒండవసారి నియమితులైన కోడి సైదులుయాదవ్‌ను మంగళవారం జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్య క్షులు పొల్లా నర్సింహారావుయాదవ్ ఆధ ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పొల్లా నర్సింహారావు మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ కోడి సైదులు, మంత్రి జగ దీష్‌రెడ్డి సహాయ సహకారాలతో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.




## కాంగ్రెస్ మండల నూతన కమిటీ ఎన్నిక జరపాలి



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*
ఇటీవల రాత్రికి రాత్రే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నిక జరిపారని దీనిపై పునరాలోచించి నూతన కమిటీ ఎన్నిక చేస్తే మంచిదని కాంగ్రెస్ పార్టీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె పాషా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాను గతంలో కమ్యునిష్టు పార్టీలో పనిచేస్తుండగా వైఎస్ఆర్ నాయకత్వం నచ్చి కాంగ్రెస్‌లో చేరానని ఈక్రమంలో గత మండల పరిషత్ ఎన్నికల్లో కోఆప్షన్ సభ్యునిగా ఎన్నికై అనేక ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారం అయ్యేలా చేశానన్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మొగళ్ళపు చెన్నకేశవరావు పార్టీని కాపాడుకుంటూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుండగా అర్థాంతరంగా, పార్టీ శ్రేణులకు తెలియకుండా వారి అభిప్రాయం తీసుకోకుండా మండల అధ్యక్ష పదవి రాంబాబుకు ఇచ్చారని అన్నారు. ఈ విషయంపై జిల్లా నాయకత్వం సరైన నిర్ణయం తీసుకొని మరలా నూతన కమిటీ ఎన్నిక చేస్తే మంచిదని లేకుంటే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని సన్మానించిన రమేష్



*దమ్మపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*
దమ్మపేట మండల ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కందుకూరి నాగార్జున(సికె)ను అశ్వారావుపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌టిపి నాయకులు, హైకోర్టు న్యాయవాది పెనుబల్లి రమేష్ ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల పరిధిలోని అంకంపాలెంలో ఆయనను కలుసుకున్న నేపథ్యంలో రమేష్ శాలువాతో సికెను సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో అక్కం సత్తిబాబు, దర్శి ఫణికుమార్, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి నాయకుల నిరసన



*దమ్మపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ధరణి పోర్టల్ సవరణ చేయాలని, రైతుకు ఒకేదఫా లక్ష రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు, మండల అధ్యక్షుడు దారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై వెళ్లే అయ్యప్పలకు లయన్స్‌క్లబ్ చేయూత




వైరా,డిశెంబర్27,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శబరిమలై వెళుతున్న నిరుపేద కన్నె స్వాములకు రవాణా ఖర్చుల నిమిత్తం రూ.5వేలను లయన్స్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, నంబూరి మధు చేతుల మీదుగా అందజేశారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ రూ.2వేలు, కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు రూ.2వేలు, లయన్ నంబూరి రామారావు వెయ్యి రూపాయలు ఆర్థిక చేయూత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, కాటేపల్లి రామక్రిష్ణ, కొణతాలపల్లి సుబ్బారావు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్‌లో రొయ్య పిల్లలు విడుదల



వైరా,డిశెంబర్27,ప్రభాతవార్త:

వైరా రిజర్వాయర్‌లో రొయ్య పిల్లలను ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయశర్మ విడుదల చేశ:ఆరు. మున్సిపాలిఇటీ పరిధిలోని 19వ వార్డు లాలాపురంలో రొయ్య పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఆంజనేయశర్మ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1,00,129 చెరువులు, కుంటల్లో 3.62 కోట్ల చేప పిల్లలను విడుదల చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎఫ్‌డివో వీరన్న, వైరా మత్స్యశాఖ అధికారి బుచ్చిబాబు, పలువురు మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా తాటిపూడిలో అయ్యప్ప సంకీర్తన

వైరా,డిశెంబర్27,ప్రభాతవార్త:



వైరా మండలం తాటిపూడి గ్రామంలో మంగళవారం మాల ధరించిన అయ్యప్పలు సంకీర్తన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక స్నానాలను ఆచరించిన అయ్యప్పలు మాలతో ఆలయం వద్దకు వెళ్లి సీనియర్ గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక సంకీర్తన మండపాన్ని నిర్మించి కీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప సంకీర్తన కార్యక్రమాల్లో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప గీతాలను ఆలపించారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకుదరఖాస్తులు చేసుకోవాలి

మునుగోడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును ఒప్పంద పద్ధతిలో సమగ్ర శిక్ష ద్వారా చేయనున్నట్లు మండల విద్యాధికారి కె. నర్సింహా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్టుకు 7వ తరగతిత ఉత్తీర్ణత కలిగి అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు కెజిబివి ప్రత్యేక అధికారిణికి ఈ నెల 29 నుండి జనవరి 4వ తేదీ వరకు ధరఖాస్తులు అందజేయాలన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ప్రచార జాత



కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాతను మద్దులపల్లిలో మంగళవారం ప్రారంభించి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ....ఈ నెల 29న ఖమ్మంలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పిన్నరై విజయన్ వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కార్యదర్శి బి.వెంకట్, మాజీ ఖమ్మం పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం లు హాజరౌతున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అంబటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధావత్ శ్రీను, సీఐటీయు మండల అధ్యక్షులు ఉప్పరి సూర్యనారాయణ, సీఐటీయు మండల కన్వీనర్ ఉపతల వెంకన్న, గుండా వెంకటరెడ్డి, సకినాల శ్రీనివాస్, అడపా ఉపేందర్, కె.నర్సిరెడ్డి, మేడ నాగేశ్వరరావు, ఏ.రాజశేఖర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తొలుత ప్రచార యాత్రను సంఘం సీనియర్ నాయకులు అడపా రామనాథం జెండా ఊపి ప్రారంభించారు.

## కామేపల్లి డాక్టర్ శ్రావణ్‌కుమార్ బదిలీ డాక్టర్ స్రవంతికి పదోన్నతి





కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ నేలకొండపల్లి పీహెచ్‌సీకి బదిలీ అయ్యారు.గత మూడున్నర ఏళ్ళుగా శ్రావణ్‌కుమార్ ఇక్కడ బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి రోగులు, ప్రజలకు విశిష్ట సేవలు అందించి డాక్టర్ వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలిచారు.సాధారణ బదిలీల్లో భాగంగా శ్రావణ్‌కుమార్‌ను నేలకొండపల్లికి బదిలీ చేస్తూ హైదరాబాద్ హెల్త్ డైరెక్టర్ నుండి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.కాగా వైద్యశాలలో గత 5ఏళ్ళుగా సమర్ధవంతంగా కాంట్రాక్ట్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వేముల స్రవంతి బోనకల్లు వైద్యశాలకు రెగ్యులర్ డాక్టర్‌గా పదోన్నతి పై వెళ్లుతున్నారు.ఇరువురు డాక్టర్లు ఏజన్సీ ప్రాంతంలో రోగులు, మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలందించి అందరికి ఆరోగ్యాన్ని అందించి కరోనా మహమ్మారిని పారద్రోలి, వైద్యశాలను సాధారణ ప్రసవాలలో సిబ్బంది సహకారంతో విశేష కృషి చేసి జిల్లాలోనే అగ్రగామిగా నిలపారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రోగులు, రాజకీయ పక్షాల శ్రేణులు, గ్రామస్తులు, అధికారులు, ఉద్యోగులు స్పష్టం చేశారు.

## కామేపల్లి వైద్యాధికారులుగా నెల్లూరి చందన, శిరీష

కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులుగా నెల్లూరి చందన, శిరీషలు మంగళవారం నియమితులయ్యారు.ఇక్కడ డాక్టర్లుగా పనిచేసిన రచ్చ శ్రావణ్‌కుమార్ నేలకొండపల్లి పీహెచ్‌సీకి,వేముల స్రవంతి బోనకల్లు పీహెచ్‌సీకి బదిలీ కావడంతో కారేపల్లిలో కాంట్రాక్ట్ పద్ధతిలో డాక్టర్‌గా పనిచేస్తున్న నెల్లూరి చందన రెగ్యులర్ డాక్టర్ గా పదోన్నతి పొంది కామేపల్లి వైద్యశాలకు బదిలీపై డీడీవోగా నియమితులయ్యారు.అదే విధంగా ఆదిలాబాద్ జిల్లాలో పనిచేస్తున్న డాక్టర్ శిరీష కూడ బదిలీపై కామేపల్లి వైద్యశాలకు విచ్చేస్తున్నారు.హైదరాబాద్ హెల్త్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.మాలతి నుండి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో వారు బాధ్యతలు చేపట్టనున్నారు.




## రహదారి నిర్మాణానికి మహిళ చేయూత



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 27

రైతులు పొలాలకు వెళ్లేందుకు సరైన రహదారి మార్గం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని బానోతు లక్ష్మీ మంగళవారం ఆ రహదారి మార్గానికి 50 ట్రకు ౖల మరాన్ని అందజేసారు. సింగరేణి మండలం ఉసిరికాయపల్లి పంచాయతీ పరిదిలోగల హోలియాతండా సమీపంలోని పొలాలకు వెళ్లే రహదారి మార్గం లోతైన గుంతలు ఏర్పడి ఇబ్బందికరంగా మారింది. సమాచారం తెలుసుకున్న సేవా ఫౌండేషన్ అద్యక్షురాలు బానోతు లక్ష్మీ రహదారి మార్గాన్ని మరమ్మత్తులు చేయించారు. ఈ మార్గానికి సర్పంచ్ బానోతు బన్సీలాల్ ప్రారంభించారు. సేవా పౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోతు రవి, భూక్యా రవి, సాయి రాంకిషోర్ నాయక్ పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మదన్‌లాల్



వైరా,డిశెంబర్27,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు లాలాపురంలో మంగళవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురిని మదన్‌లాల్ పరామర్శించారు. ఇటీవల పోలీస్ ఈవెంట్స్‌కు ప్రిపేర్ అవుతున్న షేక్ పాషా రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని పాషా ఇంటికెళ్లి ఆయనను పరామర్శించి అధైర్యపడవద్దు అని, ధైర్యంగా ఉండాలని, పట్టుదలతో మరో ఉద్యోగాన్ని సంపాదించాలని ధైర్యం చెప్పారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ జమాల్ ఇంటికెళ్లి జమాల్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో కూరాకుల బసవయ్య చనిపోయిన విషయం తెలుసుకొని వారి ఇంటికెళ్లి బసవయ్య కుటుంబ సభ్యులను మదన్‌లాల్ పరామర్శించారు. మదన్‌లాల్ వెంట మాజీ సర్పంచ్ షేక్ సైదా, నల్లబోలు వెంకటరెడ్డి, పాముల వెంకటేశ్వర్లు, దామా నాగయ్య, దామా సత్యం, సయ్యద్ జమాల్, జాని, షేక్ ఖాసిం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి డిమాండ్ చేశారు. మంగళవాం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక ఆర్డీవో కారా ్యలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి, ఉచిత ఎరువుల హామీని అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి పసల్ బీమా యోజ న పథకం రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించి వారికి కూడా రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయాలని, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవ సాయానికి సంబంధించిన పరికరాలను రైతులకు సబ్సిడిలో ఇవ్వాలన్నారు.

# సత్తుపల్లి మున్సిపాలిటికి రూ. 26 కోట్ల 94 లక్షలు మంజూరు

## కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మున్సిపల్ మరియ ఐటీశాఖల మంత్రి కేటీఆర్ రూ. 26 కోట్ల 94 లక్షల నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని పలు వీధులలో రూ.3 కోట్ల 6 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులు గతంలో పూర్తి చేయడం జరిగింది. గతంలో సత్తుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి మున్సిపల్ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ రావడం జరిగింది. మున్సిపాలిటీలోని పలు వీధులలో పెండింగ్‌లో ఉన్న పల అభివృద్ధి పనులు చేయడానికి రూ. 26 కోట్ల 94 లక్షలు నిధులు కావాలని కోరడం జరిగింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అడిగినటువంటి నిధులను మంగళవారం మంత్రి కేటీఆర్ పైన తెలిపిన నిధులు మంజూరు చేశారు. అట్టి నిధులను రాష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి



అరవింద్ కుమార్ మంజూరైన నిధుల ఉత్తర్వులనుజారీ చేయడం జరిగింది. నిధులు మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చిన కార్యదర్శి అరవింద్ కుమార్‌ని ఎమ్మెల్యే సం డ్ర వెంకటవీరయ్య, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు కృతజ్ఞతలు తెలిపారు.

# వీ.యం. బంజర్ ఉన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్‌ల బహుకరణ

*పెనుబల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

ఐడియాస్ స్వచ్ఛంద సంస్థ తరఫున వ్యవస్థాపకులు శౌరి, కో-ఆర్డినేటర్ అభి మంగళవారం మండల పరిధిలోని వీయం. బంజర్ ఉన్నత పాఠశాలకు మంగళవారం రెండు ల్యాప్‌టాప్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా శౌరీ మాట్లాడుతూ 433 మంది విద్యార్థులు ఉండి, అంకితభావంతో సిబ్బంది పనిచేయడాన్ని, పాఠశాల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఎస్ఎంసి సహకరించడాన్ని తాము గమనించామని, విద్యార్థులకు ప్రభావవంతంగా



డిజిటల్ లైసెన్స్ చెప్పడం కోసం రెండు ల్యాప్‌టాప్‌లను, వాలంటీర్‌ను ఇచ్చామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఐడియాస్ సంస్థ తమపై ఉంచిన నమ్మకంను నిలబెట్టుకున్నామని తెలిపారు. పాఠశాల సీనియర్ టీచర్ వనమా నాగేశ్వరరావు పాఠశాలకు బీఎస్ఎన్ఎల్ వైఫై సౌకర్యం కల్పించడం కోసం రూ. 5 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వరరావు, వివి. రామారావు, వై. శ్రీనివాస్, ఉమారాణి, సోమ్లా నాయక్, కెఎస్ఎస్. రాజు, పద్మలత, మునీరున్నీసాబేగం, సైదారావు, కృష్ణనాయక్, కిరణ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి




*పెనుబల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

ఈ నెల 29వ తేదీన జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి తెలిపారు. మంగళవారం విఎం. బంజర్ సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాచర్ల భారతి మాట్లాడుతూ కేరళ ముఖ్యమంత్రి పినరాన్ విజయన్, తమ్మినేని వీరభద్రం, బి. వెంకట్ తదితరులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని అన్నారు. కార్మిక స్థితి గతులను ఈ మహాసభ అనేక చర్యలు, పోరాటాలకు సిద్ధం కావడానికి వేదిక కానుందన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల నాయకులు పోటు రాజారావు, కంటే సత్యం, చెమట విశ్వనాథం, చలమాల నరసింహారావు, మామిళ్ళ వెంకటేశ్వర్లు, తాండ్ర రాజేశ్వరరావు, రాజునేని మంగమ్మ, నల్లబోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై అవగాహన

*కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం పంచాయితీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం నూతనంగా ప్రవేశపెట్టిన కార్యక్రమంపై పంచాయితీ కార్యదర్శులకు, పంచాయితీ సర్పంచ్‌లకు చెక్కులు వినియోగంపై అవగాహన, పీఎఫ్ ఎంఎస్ చెల్లింపులపై అవగాహన కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవికుమార్, ఎంపిఓ వీరస్వామి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత్ బస్‌పాస్‌ల పంపిణి



*కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్లూరు పరిసర ప్రాంతాల్లోగల దివ్యాంగులకు టీఎస్ ఆర్టిసి ఆధ్వర్యంలో ఉచిత బస్‌పాస్‌లను గ్రామపంచాయితీ ఆవరణలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు డాక్టర్ లక్కినేని రఘు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చలువాది నగేష్, సెక్రటరి దారా సురేష్, ట్రెజరర్ గంగుల నారాయణరావు, ఆర్యవైశ్య పట్టణ కమిటి అధ్యక్షులు పసుమర్తి రాంబాబు, ఆర్టిసి ఆనందరావు, ఐ. రమేష్, లయన్స్ మిత్రులు దోసపాటి భాస్కరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, రాయల మురళీధర్, ఎల్. అప్పల్నాయుడు, జి. అప్పల్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ హక్కుల పోరాట సమితి మండల కమిటీ



*కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

కల్లూరు లోని హనుమతండా గ్రామానికి చెందిన బానోత్ నందూ నాయక్‌ను రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ సతీష్ నాయక్, మిగతా కమిటీ సభ్యులు కలిసి కల్లూరు మండల అధ్యక్షులుగా ఎన్నుకుని మంగళవారం ఆయనకు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నందూ నాయక్ మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యత ప్రకారం ప్రతి గిరిజనులకు తగిన న్యాయం చేస్తానని, అదే విధంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరుస్తానని, గిరిజన సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడుతానని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్‌కు, రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్‌కు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్‌కు, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ సతీష్ నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## అభివృద్ధి పనులను సందదర్శించిన జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్



*సత్తుపల్లి, డిసెంబర్ 27 ,ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని పల్లెవాడ మరియు మొద్దులగూడెం గ్రామ పంచాయతీలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ పవణ్ మంగళవారం సందర్శించారు. ఈ సందదర్భగా ఆయన పల్లె ప్ర గతి పనులలో భాగంగా నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్‌లు, బృహత్ పల్లె ప్రకృతి పల్లెపక్రతి వనాలు, సీసీ రోడ్లతోపాటు పలు అభివృద్ధి పనులను ఆయన సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల ఈసీ శంకర్, పల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ రావూరి నాయుడు, మొద్దులగూడెం పంచాయతీ కార్యదర్శి కోట రాజేశ్వరి, నాయుడు బాపూజీ, ఫీల్డ్ అసిస్టింట్ కంటె ప్రసాద్‌పాల్గొన్నారు.

## కుమ్మరుల ఆత్మ గౌరవ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర కమిటీ



*సత్తుపల్లి, డిసెంబర్ 27 ,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం వివిధ కులాలకు ఆత్మ గౌవర భవనాలకోసం స్థలాలను కేటాయించి నిర్మాణానికి కావాల్సిన నిధులు కూడా ప్రభుత్వం ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. దీనిలో భాగంగా కుమ్మరుల ఆత్మ గౌరవ భవన నిర్మాణం కోసం హైదరాబాదులో ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన 3 ఎకరాల స్థలాన్ని తెలంగాణ కుమ్మరి సంఘం 880/2014 కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ భవన నిర్మాణం కోసం తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనీల్ కుమార్, సలహాదారు తిగుళ్ల యాదగిరి , లీగల్ అడ్వైజర మల్లికంటి వెంకన్నలు స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరుల ఆత్మగౌరవం భవన నిర్మాణ: కోసం స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే భవన నిర్మాణం కోసం భవిష్యత్‌లో ఏలాంటి కార్యక్రమాలు చేయాలనే విషయంపై అందరూ కలిసి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సరికొండ వెంకటేశ్, కార్యదర్శి కాకులారం శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ట్రస్టు సభ్యులు రాము, మల్లాజిగిరి కుమార్, తీగల రాజేందర్, ఎల్‌బి నగర్ మల్లారపు శ్రీనివాస్, సూర్యనారాయణ, చంద్రశేఖర్, అంజయ్య తదిరులు పాల్గొన్నారు.

## రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

కల్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సర్వసభ్యుల సమావేశం గురువారం ఉదయం గం. 10.00ల నుండి జరుగుతున్నట్లు ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. ఎంపిపి బీరవల్లి రఘు అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్యుల సమావేశంలో అధికారులు అందరూ ఉదయం. గం. 10.00ల కెల్లా హాజరు కావాలని ఎంపిడిఓ తెలిపారు. ఆయా శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని పేర్కొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్ సాధిస్తాం: సోమయ్య

**-తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడుగా మాదాసు నియామకం**





*నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):* రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మెడలు వంచైనా తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్ సాధిస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య వెల్లడించారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొంగల పాలైందని, అందిన కాడికి దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం నేలకొండపల్లి లోని మామిడి తోటలో తొలిదశ, మలిదశ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో బత్తుల సోమయ్య మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ పిలుపుతో ఉద్యమంలో పాల్గొన్న 1200 మంది అమరులైనారని ఆయన చెప్పారు. అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారుల కుటుంబాలకు తెలంగాణా ఉద్యమ పోరాట పలాలు అందాలనే ఉద్యేశ్యంతో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఏర్పాటైందని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమ స్పూర్తితో ఉద్యమకారుల కార్పోరేషన్ ఏర్పాటు కోసం పోరాడుతున్నట్లు ఆయన చెప్పారు. కేసిఆర్ ఉద్యమద్రోహులకు పదవులు కట్టబెట్టారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడింది తామైతే ఉద్యమద్రోహులు తెలంగాణ ఫలాలు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం తరహాలో తెలంగాణ ఉద్యమకారుల కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత రవాణా, వైద్య సౌకర్యం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు తదితర సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని, నడిరోడ్డున పడ్డ ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చెయ్యాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కమిటీలను నియమించి ఉద్యమకార్యాచరణ రూపొందించ నున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో హైదరాబాద్‌లో పదివేల మంది ఉద్యమకారులతో పెద్దఎత్తున బహిరంగసభ ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కమిటీని నియమిస్తు న్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షుడుగా మాదాసు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మీసాల రాంచందర్, గౌరవ సలహాదారుడుగా మేరుగు పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా కోయ వెంకటనారాయణ, చిన్నం సంగయ్య, చావా రమేష్, షేక్.డాన్, షేక్.అఫ్జల్‌మియా, కార్యదర్శులుగా తోట వెంకటనారాయణ, అంగడి బిక్షం, అంబాల రామారావు, కోశాధికారిగా వడ్డియా రాజేష్, ప్రచార కార్యదర్శిగా అశోక్‌సింగ్, సహాయ కార్యదర్శులుగా అంబాల రామారావు, బోనగిరి నర్సింహారావు, అబ్బనపురి నర్సింహాచారి, బొల్లికొండ పాపయ్య, తీగ రాములు, రామాంజనేయులు, కల్వకుంట్ల లత, కుక్కల సత్యంలతో పాటు మరొక 20మందితో కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో కూసుమంచి, తిరమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పైనంపల్లి సర్పంచ్ పదవికి రాజీనామా



*తిరుమలాయపాలెం, , (ప్రభాతవార్త ):* అధికార టీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ తన పదవికి రాజీనామా చేసిన వైనం మంగళవారం తిరుమలాయపాలెం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని పైనంపల్లి గ్రామానికి చెందిన తీగల రంగమ్మ 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ నుండి పోటీ చేసి సర్పంచ్‌గా గెలిచారు. పదవి కాలం మరో ఏడాది ఉండగానే ఆమె తన పదవికి రాజీనామా చేస్తున్న ట్లు ప్రకటించారు. తొలుత ఆమె రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజే యగా తదుపరి స్థానిక ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరికి వేరుగా రాజీనామా లేఖలను అందజే శారు. వయోభారం, అనారోగ్యం సమస్యలతో తన సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె లేఖలో పేర్కొన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రజలకి జవాబుదారీతనంగా ఉంటూ పారదర్శ కతతో గ్రామాభివృద్ధికి కృషి చేశానని ఆమె వివరించారు. ప్రస్తుతం ఆరోగ్యం సహకరించపోవడంతో సర్పంచ్ బాధ్యతలు నిర్వహించలేకపోతున్నానే తప్ప మరే ఇతర కారణాలు లేవని ప్రజాపక్షంతో తెలిపారు.

**- చర్చనీయాంశగా సర్పంచ్ రాజీనామా....**

సర్పంచ్ రాజీనామా అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి నియోజకవర్గం, ఎమ్మెల్యే, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు సొంత మండలంగా పైగా అధికార పార్టీ సర్పంచ్ కావడంతో రాజీనామా విషయానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఇదిలా ఉండగా సర్పంచ్ తీగల రంగమ్మ రాజీనామాకు అధికారులు ఆమోదిస్తారా...? లేదా...? అనేది వేచి చూడాలి. ఒకవేళ ఆమోదం తెలిపితే ఉప ఎన్నికలు జరిగే వరకు ఇన్‌చార్జీ సర్పంచ్ బాధ్యతలని ఉప సర్పంచ్, వార్డు సభ్యులలో ఒకరిని ఎన్నుకుని అప్పగిస్తారన్న సంగతి తెలిసిందే.

***- పంచాయితీలకు నిధులు రాక సర్పంచులు ఇబ్బందులు....***

గ్రామ పంచాయితీలకు సుమారు 6నెలల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు నిలిపివేయడంతో గ్రామాల్లో వివిధ పనులు చేపట్టాలంటే నిధులు లేక సర్పంచులు అప్పులు తెచ్చి పెట్టలేక కొంత మంది రాజీనామాకు సిద్ధమౌతున్నారు. గ్రామ పంచాయితీలో సర్పంచులు గతంలో చేసిన పనులకు ఇంత వరకు బిల్లులు రాలేదని వాపోతున్నారు. అధికార పార్టీ వారే నేరుగా రాజీనామా చేయడం విశేషం. ఇప్పటికైనా గ్రామ పంచాయితీలకు నిధులు మంజూరు చేయాలని పంచాయితీ సర్పంచులు కోరుతున్నారు.

## కొనసాగుతున్న ఉచిత కుట్టు శిక్షణ శిబిరం

*కామేపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):* మండల కేంద్రమైన కామేపల్లిలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరం విజయవంతంగా కొనసాగుతుంది. డాక్టర్ ఉప్పల శారద సారథ్యంలో వీఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శిబిరం కొనసాగుతుంది. వస్త్ర పరిశ్రమలో స్థిరమైన ఉపాధి కోసం యువత నైపుణ్య పెంపు పథకంలో భాగంగా కుట్టు శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఇప్పటికే డీవీఆర్ సెంటర్ కామేపల్లిలో ట్రైనర్ కామ భవాని 8 బ్యాచ్‌లకు విజయవంతంగా శిక్షణ ఇచ్చి కుట్టు శిక్షణలో సంపూర్ణ పరిజ్ఞానం అలవర్చడం జరిగింది. మహిళలు కూడా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏజన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు చైర్మన్ ఉప్పల శారదకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# తమిళనాడు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా గోపాల్

*శాలిగౌరారం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)* నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఐఎస్ కూతాటి గోపాల్ తమిళనాడు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పదోన్నతి పొందారు. 1992 ఐఎస్ బ్యాచ్‌కు చెందిన గోపాల్ ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌లో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పదోన్నతి పొందారు. మంగళవారం సిఎం స్టాలిన్‌ను చెన్నైలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గోపాల్ పుష్పగుచ్ఛం అందజేశారు.




## ప్రార్థనా మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ రూ.లక్ష విరాళం



*నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):* సదాశివపురం గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న హెబ్రోన్ ప్రార్థనా మందిరం నిర్మాణంకు గాను రూ.లక్ష విరాళంను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రకటించారు. ప్రార్థనా మందిరం కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి దాతృత్వంతో ఈ విరాళంను ప్రకటించారు. దీంతో సదరు నగదు రూ.లక్ష విరాళంను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ద్వారా మంగళవారం హెబ్రోన్ ప్రార్థనా మందిరం కమిటీ సభ్యులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో హెబ్రోన్ ప్రార్థనా మందిరం కమిటీ సభ్యులు జిల్లపల్లి ఆదాం, జిల్లపల్లి తిరపమ్మ, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, చిర్ర భరత్, చిర్ర భాగ్యమ్మ, జిల్లపల్లి నాగేశ్వరరావు, నోచిన నాగరాజు, జిల్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేసిఆర్ విఫలం



*నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):* రాష్ట్రంలో రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో సిఎం కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్ విమర్శించారు. మంగళవారం ఖమ్మం నగరంలో బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో జిల్లా కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలోకలక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో నేలకొండపల్లికి చెందిన బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్‌తో పాటు మరి కొందరు బిజెపి నాయకులు పాల్గొన్నట్లు చెప్పారు.



### వెనకబాటుతనం నుంచి మాదిగలను విముక్తి చేయడమే లక్ష్యం

*నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):* సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మాదిగ జాతిని అభివృద్ధిలో నడిపించి వెనకబాటుతనం నుంచి విముక్తి చేయడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్‌మాదిగ వెల్లడించారు. మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం బిజెపి ప్రభుత్వ మెడలు వంచడానికి మాదిగ జాతి మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. జనవరి 6వ తేదీన బెంగుళూరులో జరుగనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సుకు మాదిగలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతిమాదిగ, ఎమ్మెస్పీ జిల్లా కోకన్వీనర్ వంగూరి ఆనందరావుమాదిగ, జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్‌మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ పగిడికత్తుల ఈదయ్యమాదిగ, జిల్లా నాయకులు పొట్టపింజర బాలస్వామి మాదిగ,

# పదవి కోసం పలువురు ప్రయత్నాలు

*భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ పదవి కోసం రోజు రోజుకు పోటీ పెరుగుతున్నది. అట్టి పదవి నాకు అంటే నాకు వస్తుందంటూ కొంత మంది నాయకులు గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ప్రచారం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా ఏకతాటి మీద గల నాయకులు, కార్యకర్తలు వైస్ ప్రసిడెంట్ విషయంలో చీలికలుగా మారి వారి వారి నాయకుల కోసం రోజు చర్చించుకోవటం సాగుతున్నది. భూపాలపల్లి వైస్ పదవికి నేనంటే నేను అంటూ అర్హత కలిగిన వాడినని తమ క్యాడర్ వద్ద చర్చించుకోవటం గత 10 రోజులుగా నడుస్తున్న వ్యవహారం. వైస్ ప్రసిడెంట్ పదవి కోసం కొంత మంది నాయకులు గనుల వద్ద కార్మికులను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరి కొందరు తమ పదవి కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటూ తమకు వచ్చేలా చూడాలని వారి గాడ్‌ఫాదర్‌ల వద్ద విన్నపాలు చేసుకుంటున్నారు. మరి కొందరు పార్టీ, యూనియన్ కోసం క్రీయాశీలకంగా పనిచేస్తున్నందున తనకు ఆ పదవి వస్తుందని భావిస్తున్నారు. వైస్ ప్రసిడెంట్ పదవి నాకు అంటే నాకు వస్తుందని, నాకు మాత్రమే యూనియన్‌ను నడిపే సత్తా ఉందని పేర్కొంటూ అప్పుడే పైరవీల జోరు సాగిస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలో గనులు, డిపార్ట్‌మెంట్‌లు, కార్మిక వాడలు, నలుగురు కార్మికులు ఒక్క చోట ఉన్న ప్రదేశంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జోరుగా సాగుతున్నది. అంతటితో ఆగకుండా కొంత మంది కులాల సమీకరణతో మాకు అంటే మాకు పదవిని కేటాయిస్తే రానున్న రోజులలో భూపాలపల్లి ఏరియాను దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ విషయంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

పలు గ్రూప్‌లలో పోస్టింగ్‌లు పెడుతూ తమకు అంటే తమకు అని తమకు తామే పదవి వస్తుందని బ్రాంతి పడుతున్నారు. మరి కొంత మంది మరో మాజీ వైస్ ప్రసిడెంట్‌కు పదవి ఇవ్వాలని మద్దతు కూడబెడుతున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో కొక్కుల తిరుపతి కొనసాగగా డిసెంబర్ మొదటి వారంలో అనారోగ్యంతో మృతి చెందగా అట్టి పోస్టు ఖాళీ అయింది. పోస్టు ఖాళీ అయి కొద్ది రోజులు గడిచినప్పటికి పదవిపై ఆశలు పెట్టుకున్న వారంతా అట్టి పదవిని సొంతం చేసుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. కొక్కుల తిరుపతి మరణానంతరం ఖాళీ అయిన పదవిని యూనియన్‌కు చెందిన అధిష్టానంతో పాటు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సలహా మేరకు నియామకం జరిగే అవకాశముంది. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఎంఎల్ఎ టీబీజీకేఎస్ బ్రాంచీ కమిటీలో ఎటువంటి చీలికలు రాకుండా ఉండటం కోసం కొంత మందితో కమిటీని వేసినట్లు ప్రచారం సాగుతున్నది. అయినప్పటికి పదవి కోసం ఆశ పడుతున్న వారంతా ఎవరికి వారే తమ ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా రత్నం సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మాజీ వైస్ ప్రసిడెంట్‌గా కొనసాగిన బడితెల సమ్మయ్య, సీనియర్ నాయకుడు మెత్కుపల్లి సమ్మిరెడ్డి, కేంద్ర కమిటీ నాయకుడు ఏబూసి ఆగయ్య పేర్లు వినపడుతున్నాయి. అదే విధంగా ఎస్సీ వర్గానికి చెందిన గొడిప చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు, ఎస్టీ వర్గం నుండి ప్రేంసింగ్ పేర్లు ఉపాధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు కార్మిక వర్గాల నుండి విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా మాజీ వైస్ ప్రసిడెంట్‌గా గతంలో పనిచేసిన బడితెల సమ్మయ్య గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పార్టీ, యూనియన్ ఆవిర్భావం నుండి క్రీయాశీలకంగా పనిచేయటంతో పాటు ఎటు వంటి స్వార్ధం లేకుండా పనిచేశానని, పార్టీలో 2001 నుండి, యూనియన్‌లో 2003 నుండి పనిచేసి గనుల వద్ద టీబీజీకేఎస్ జండాలను రెపరెపలాడించానని, గతంలో వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసిన అనుభవంను యూనియన్ పరిగణలోకి తీసుకుంటుందని భరోసాగా ఉన్నారు. కేంద్ర కమిటీ నాయకుడు ఏబూసి ఆగయ్య సైతం పదవిని ఆశిస్తుండగా తెలంగాణ ఉద్యమంతో పాటు ట్రేడ్ యూనియన్‌లో పనిచేసిన అనుభవంను యూనియన్ పరిశీలించాలని కోరుతున్నారు. ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు కాంగ్రేస్ నుండి టిఆర్ఎస్, టీబీజీకేఎస్‌లో చేరిన రత్నం సమ్మిరెడ్డి, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డిలు చేరగా వారు సైతం ఎంఎల్ఎ నుండి వచ్చే ప్రకటన కోసం వేచి చూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గంకు చెందిన వారు వారి పదవి కోసం వారి పోరాటం సాగిస్తున్నారు. పార్టీ, యూనియన్‌కు చెందిన వారిని కలుస్తూ తమ వర్గంకు కేటాయించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా స్ధానిక ఎంఎల్ఎ మాత్రం ఆరుగురితో కమిటీని వేయనున్నట్లు ఆదివారం విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. మరి కొద్ది రోజులలో ఈ సమస్యకు ఫుల్‌స్టాఫ్ పడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.